అవినీతిని, అక్రమాలను చూస్తూ ఉరుకోవడమే అతి పెద్ద పాపం..

చైతన్య వారధి
చారిటబుల్ ట్రస్టు ప్రజా చైతన్యం కోసం

RNI.No.APTEL \ 2006 \18521

# చైతన్య వారధి

తెలుగు దిన పత్రిక

website:www.cvdaily.in

CHAITANYA VARADHI TELUGU DAILY

Simultaneously Published from Visakhapatnam, Vizianagaram, Ananthapur and Guntur

చైతన్యవారధి పత్రికకు జిల్లాలో ప్రతి మండల కేంద్రం నుంచి రిపోర్టర్లు కావలెను. స్థానిక రాజకీయ, సామాజిక అంశాలపై అవగాహన ఉండి, ప్రజా సమస్యలను వార్తల రూపంలో వెలుగులోకి తేవాలన్న ఆసక్తి ఉన్న యువకులకు ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్రదించండి - 9848682422

VISAKHAPATNAM సంపుటి: 19 సంచిక: 194 శనివారం 10-1-2026 ఎడిటర్ : బి.గోపీనాథరావు పేజీలు : 8 వెల : 1.00

# పిఠాపురంలో గొడవలు పెడదామనుకుంటే ఏరేస్తా





## - 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' సభలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

కాకినాడ: 'కేంద్రం, రాష్ట్రంలో పార్టీలతో కూటమిని నిర్మించడం కష్టం.. విడగొట్టడం చాలా సులువు. కొంతమంది అదే చేయాలని చూస్తున్నారు. దయచేసి మన కూటమిని బలహీనపర్చేలా ఎవరూ వ్యవహరించొద్దు' అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో శుక్రవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలను ఆయన ప్రారంభించారు. ప్రజలకు సుస్థిర పాలన అందివ్వాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. సీఎం చంద్రబాబుకు, తనకు మధ్య అపారమైన అవగాహన ఉందన్నారు. ఇద్దరి మధ్య ఎలాంటి అరమరికలు, విభేదాలు లేవని.. ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం అంతా సమష్టి కృషేనని స్పష్టం చేశారు. 'గత పాలకులకు బూతులు తిట్టడం, కేసులు పెట్టడం, ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేయడమే తెలుసు. మళ్లీ ఆ పాత పద్ధతినే పిఠాపురంలో మొదలుపెట్టారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించి అభద్రతా భావానికి గురిచేస్తే ఉపేక్షించవద్దని పోలీసులకు చెబుతున్నా. రాజకీయంగా విమర్శలు చేస్తే తీసుకుంటాం.. అంతే తప్ప వ్యవస్థలకు అతీతంగా ఉంటాం, కులాలు, మతాల మధ్య గొడవలు పెట్టి ప్రజల్లో వైషమ్యాలు సృష్టిస్తామంటే సహించం. పిఠాపురానికి వచ్చి గొడవలు పెడదామంటే ఇక్కడ కూర్చునే ఏరేస్తా' అని రాజకీయ ప్రత్యర్థులను పవన్ హెచ్చరించారు. 'పులివెందులలో సొంత బాబాయిని చంపినా అక్కడ వార్త రాదు. అదే పిఠాపురంలో ఇద్దరు చిన్నపిల్లలు కొట్టుకుంటే కులాలు, మతాలు తీసుకొచ్చేస్తున్నారు. ఇక్కడ కొబ్బరాకు రాలినా, తాటాకు ఊడినా, పక్షి వెంట్రుక నేల రాలినా దారుణాలు జరిగిపోయాయంటున్నారు. ఒకరు చెడగొడుతుంటే మీరు ఎదురు ప్రశ్నించకుంటే బలహీనులైపోతారు. పనిచేసే నాయకుల వెన్నంటి మీరు లేకపోతే పరిణామాలు వేరేగా ఉంటాయి. నేను అలాగే అనుకుంటే ఈ రోజు ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ ముందుకు వెళ్లేదా? గతంలో మా ప్రాంతాల్లోకి అడుగుపెట్టనీయమని ఛాలెంజ్‌లు చేశారు. ఇప్పుడు వాళ్లు పిఠాపురం నియోజకవర్గానికి వచ్చి వ్యతిరేకంగా చేస్తున్నారు. నేను మెత్తగా కనిపిస్తున్నానని అనుకుంటున్నారు. నా గట్టిదనం వాళ్లకు తెలియదు. గొడవ పెట్టుకోవాలంటే సిద్ధంగానే ఉన్నా. మరీ మెత్తగా ఉంటే నెత్తికెక్కి నాట్యమాడుతున్నారు. ఇలాంటి వారిని అడ్డుకోకుంటే నియంతృత్వ పోకడలే వస్తాయి' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మన సంస్కృతి మూలాలను పరిరక్షించడానికి పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఇవి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ జరగాలని పవన్ కల్యాణ్ అన్నారు. సంక్రాంతి రైతుల పండగ అని, వారికి అండగా నిలిచిన ప్రభుత్వం ఇది అని చెప్పారు.

మార్చి 14న పిఠాపురంలో ఆవిర్భావ సభ... 'మంగళగిరి కేంద్రంగా పార్టీ పరిపాలనా కార్యాలయం ఉంటుంది. పార్టీకి కేంద్ర స్థానం పిఠాపురమే. మార్చి 14న ఇక్కడే పార్టీ ఆవిర్భావ సభ నిర్వహిస్తాం' అని పవన్ కల్యాణ్ ప్రకటించారు. 'శ్రీపాద వల్లభుడి ఆశీర్వాదంతో ఇక్కడ పోటీ చేసి గెలిచా. ఈ ప్రాంతం యుద్ధ కళలకు ప్రసిద్ధి. నా ట్రస్ట్ ద్వారా మార్షల్ ఆర్ట్స్, గ్రామీణ కళలను ప్రోత్సహించేలా ఫైన్ ఆర్ట్స్‌తో కలిపి సమీకృత అకాడమీని పిఠాపురంలో ఏర్పాటు చేస్తా' అని హామీ ఇచ్చారు.

# 'రేస్' ద్వారా విశ్వసనీయ సమాచారం

## -ఫేజ్-2 ప్రారంభోత్సవంలో డిజిపి




అమరావతి: అడవులు, కొండ ప్రాంతాలు, ప్రకృతి విపత్తులు, మారుమూల ప్రాంతాల్లో వాణిజ్య మొబైల్ నెట్‌వర్కులు తరచూ విఫలమవుతున్నాయని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖకు నిరంతర, విశ్వసనీయ సమాచార వ్యవస్థను అందించడమే రిమోట్ ఏరియా కమ్యూనికేషన్ ఎన్‌హ్యాన్స్‌మెంట్ (రేస్) లక్ష్యమన్నారు. ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలను రాష్ట్రంలోని 8 జిల్లాల్లో ఏర్పాటుచేసే కార్యక్రమాన్ని డిజిపి శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేస్ వాహనం ఒక స్వతంత్ర చలనం కలిగిన మొబైల్ కమ్యూనికేషన్ కేంద్రంగా పనిచేస్తూ.. ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా కమ్యూనికేషన్ వ్యవస్థ అందుబాటులో ఉండేలా రూపొందించారన్నారు. ఫేజ్-1 2018-19లో ఎమ్‌ఒపిఎఫ్ బడ్జెట్ కింద రూ.2.13 కోట్ల వ్యయంతో 9 జిల్లాలకు ఫోర్ వీలర్స్, 20 ద్విచక్ర వాహనాలను సమకూర్చుకున్నట్లు తెలిపారు. రేస్ ఫేజ్-2 కింద 2025-26కు ఎమ్‌ఒపిఎఫ్ బడ్జెట్ కింద రూ.2 కోట్ల వ్యయంతో 8 జిల్లాలకు ఫోర్ వీలర్స్, 8 ద్విచక్ర వాహనాలు, 16 రేస్ వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ వ్యవస్థ విపత్తులు, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన ఉంటుందన్నారు. పోలీస్, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మధ్య మెరుగైన సమన్వయంతోపాటు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ ఫీల్డ్ యూనిట్లకు సంపూర్ణ కమ్యూనికేషన్ మద్దతు ఉంటుందన్నారు. గతంలో కచ్చులూరు, పోలవరం జిల్లాల్లో జరిగిన బోటు ప్రమాదం వంటి సంఘటనల్లో, కమ్యూనికేషన్ సౌకర్యాలు లేని సందర్భాల్లో ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో రేస్ వాహనాలు ప్రత్యేక కమ్యూనికేషన్ సాధనాలుగా పనిచేసి, రక్షణ సహాయక చర్యలను సమర్ధవంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించాయని డిజిపి వెల్లడించారు.

# రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## -10వేల కిలోమీటర్ల రోడ్లకు 3వేల కోట్లు కేటాయింపు - ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు



అనకాపల్లి: రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి మూడువేల కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నట్లు రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. ఉదయం జిల్లాలో జరుగుతున్న రోడ్ల పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తో కలిసి పాల్గొన్నారు. పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 10,500 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధికి మూడు వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. పనులకు సంబంధించి అన్ని అనుమతులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అనకాపల్లి జిల్లాలో 113 కోట్ల రూపాయలతో 38 రోడ్ల పనులు మంజూరు చేయడమైనదని, వీటిలో 22 పనులకు టెండర్లు పూర్తిచేయడం జరిగిందని, మిగిలిన పనులు టెండర్లు దశలో ఉన్నాయని తెలియజేసారు. ఈ పనులన్నింటిని జూన్ నాటికి పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమైన అడ్డురోడ్డు-నర్సీపట్నం, భీమిలి-నర్సీపట్నం, వడ్డాది-పాడేరు రోడ్డుపనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ఎన్.డి.పి. పథకం క్రింద 130 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన 62 కిలోమీటర్ల రోడ్డు పనులను మార్చినాటికి పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ఈ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లింపులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 60 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, 70 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లింపులకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించడం జరిగిందని, బకాయిలు, పనులకు సంబంధించిన బిల్లులు చెల్లింపులకు వారికి భరోసా కల్పించడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేయాలని వారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. గ్రామీణ రోడ్లలో కూడా భారీ వాహనాల రద్దీ పెరిగిన నేపధ్యంలో ముఖ్యమైన రహదారులను జాతీయ రహదారుల స్థాయి ప్రమాణాలతో నిర్మించుటకు పి.పి.పి. పద్దతిలో చేపట్టనున్నట్లు, అధిక లోడు వాహనాలను నియంత్రించుటకు ఫిబ్రవరి నెల నుండి టోల్ గేట్ ల వద్ద ఆటోమేటిక్ లోడు పరిశీలన యంత్రాలను ఏర్పాటుచేసి, ఆర్.టి.జి.ఎస్. తో అనుసంధానం చేసి జరిమానాలు విధించుటకు వ్యవస్థను ఏర్పాటుచేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, రోడ్లు భవనాలశాఖ ఎస్.ఇ. కె.జె. ప్రభాకర్, ఇఇ ఎన్. సాంబశివరావు పాల్గొన్నారు.

# డేటా సెంటర్లకు తక్కువ ధరకే విద్యుత్

## వాటి ఖర్చులు తగ్గించేందుకు మరిన్ని పరిష్కారాలు చూపుతాం - పుణెలో పబ్లిక్ పాలసీ ఫెస్టివల్‌లో మంత్రి లోకేశ్ వెల్లడి



అమరావతి: విశాఖపట్నంలో ఏర్పాటయ్యే డేటా సెంటర్లకు అవసరమైన పునరుత్పాదక విద్యుత్‌ను అతి తక్కువ ధరకు ఇవ్వబోతున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. వాటి ఖర్చులు ఆదా చేసేందుకు మరిన్ని పరిష్కారాలను చూపిస్తామన్నారు. దీనివల్లే రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రపంచ స్థాయి సంస్థలు ముందుకొస్తున్నాయని వెల్లడించారు. మహారాష్ట్రలోని పుణెలో గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనమిక్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పబ్లిక్ పాలసీ ఫెస్టివల్‌లో లోకేశ్ కీలకోపన్యాసం చేశారు. 'రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వాల కొనసాగింపు ముఖ్యం. ఈ విషయంలో ప్రజలు చైతన్యవంతులు కావాలి. వైకాపా ప్రభుత్వం విద్యుత్ పీపీఏలు రద్దు చేస్తామనడంతో 2019-24 మధ్య చాలా కంపెనీలు భయంతో పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. మా ప్రభుత్వం వ్చాక రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్న పరిశ్రమల గ్రౌండింగ్‌కు సంబంధించి రాబోయే రెండేళ్లలో పురోగతి చూపిస్తాం. చంద్రబాబు దార్శనిక పాలనతోనే హైదరాబాద్‌లో హైటెక్‌సిటీ, మైక్రోసాఫ్ట్, ఐఎస్‌బీ వంటి సంస్థలు ఏర్పాటయ్యాయి. వాటి ద్వారా లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 36 శాఖలకు సంబంధించి వెయ్యి రకాల సేవలు అందిస్తున్నాం. నైపుణ్యం పోర్టల్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నాం. దీనికోసం నైపుణ్య సర్వే నిర్వహిస్తాం. గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయి. సీఎం చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తోనే ఇది సాధ్యమైంది. రాష్ట్రానికి వచ్చే కంపెనీలకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంలో అనుమతులు ఇస్తాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములు, నీరు, విద్యుత్ అందుబాటులో ఉన్నాయి. నైపుణ్యాలున్న యువత సిద్ధంగా ఉన్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం. స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, కంప్రెస్డ్ బయో గ్యాస్, మెడికల్ డివైజెస్ తయారీ.. ఇలా 22 సెక్టార్లతో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అనుసంధానిస్తాం' అని పేర్కొన్నారు.

# రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ

## -తెలుగుజాతి ప్రయోజనాలే ముఖ్యం -రాయవరం సభలో సిఎం చంద్రబాబు




రాజమహేంద్రవరం: 'సముద్రంలో కలిసే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు? నీళ్లు వద్దు? గొడవలే కావాలని కొందరు బయల్దేరారు. ఇంకొందరు రాయలసీమ ఎత్తిపోతల అంటూ వివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. నాకు గొడవలు కాదు. తెలుగు జాతి ప్రయోజనాలు కావాలి. పోలవరం పూర్తయితే ఆ నీళ్లు తెలంగాణ కూడా వాడుకునే అవకాశం ఉంటుంది. వివాదాల వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలంలో ఆయన శుక్రవారం పర్యటించారు. తొలుత రాయవరం గ్రామంలో సర్వే చేసిన పంట భూములను పరిశీలించారు. అనంతరం రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ ఎటువంటి అవినీతి అక్రమాలకూ తావులేకుండా రైతులకు రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. రీసర్వే పూర్తి అయిన 6,688 గ్రామాల్లోని భూములకు సంబంధించి 22.33 లక్షల పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఏటా మూడు వేల టిఎంసిల నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయని, ఇందులో 300 టిఎంసిలు వాడుకుంటే వచ్చే నష్టం ఏమీ లేదని చెప్పారు. పట్టిసీమ కట్టి కృష్ణా డెల్టాలో వినియోగించుకుందామంటే వ్యతిరేకించారని విమర్శించారు. కృష్ణా డెల్టాలో నీళ్లను పొదుపు చేసి శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలిస్తామన్నారు.. భోగాపురం ఎయిర్‌పోర్టును పిపిపిలో కడుతుంటే ముద్దు కానీ, పిపిపి కింద మెడికల్ కాలేజీలు కడితే వద్దంటున్నారని విమర్శించారు .ట్రిబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తరహాలో ప్రధాని మోడీ, పవన్ కల్యాణ్‌తో కలిసి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జగ్గన్నపేట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండగగా ప్రకటించామన్నారు. సంక్రాంతికి కోడి పందేలు సంప్రదాయమే కానీ, జూదాల జోలికి వెళ్లొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపి జి.హరీష్‌మాథూర్, మండపేట ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో విశాఖ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దాం

## -ఇన్చార్జి మంత్రి డీబీవీ స్వామి, హోం మంత్రి అనిత పిలుపు జనవరి 24 ఫిబ్రవరి 01 వరకు ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉత్సవాలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి ఎంపీ భరత్




విశాఖపట్టణం: కొన్నేళ్ల తర్వాత పునః ప్రారంభిస్తున్న విశాఖ ఉత్సవాలను సమష్టిగా విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. శుక్రవారం డీఆర్సీ అయిన తర్వాత కలెక్టరేట్ మీటింగు హాలులో అకారులతో సమావేశమైన ఇన్చార్జి మంత్రి ఏర్పాట్లపై సమీక్షించారు. ఇదే సమావేశంలో వర్చ్యువల్ గా భాగస్వామ్యమైన రాష్ట్ర హోంమంత్రి పలు అంశాలపై సూచనలు చేశారు. వేడుకలను వైభవంగా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. అనకాప్ల జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో కూడా వేడుకలు కొనసాగేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. సమన్వయంతో ముందుకెళుతూ.. ఉత్సవాలను ఆహ్లాదకర వాతావరణంలో జరిపించ్చాన ఆవశ్యకత ఉందన్నారు. ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే విశాఖ పర్యాటకంగా ఎంతో ప్రాముఖ్యతను సొంతం చేసుకుందని, ఇక్కడ నిర్వహించే ఉత్సవాలను ఎంతో వైభవంగా జరిపించ్చాన బాధ్యత మనందరిపైనా ఉందని పేర్కొన్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం జనవరి 24 నుంచి ఫిబ్రవరి 01వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయని ఈ సందర్భంగా ఆయన తెపారు. 24, 25వ తేదీల్లో అనకాప్ల జిల్లాలో, 26 నుంచి 31వ తేదీ వరకు విశాఖలో, ఏఎస్సార్ జిల్లాలో కూడా ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 01న ఆవారం కావటంతో ప్రత్యేకంగా అరుకులో ఉత్సవాలను కొనసాగించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లు సమన్వయం వహించి పటిష్ట చర్యలు తీసుకోవ్వా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. విశాఖపట్టణంలో ఎనిమిది ప్రాంతాల్లో ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. భీమిలి, రుషికొండ, సాగర్ నగర్, ఆర్కే బీచ్ ఇతర ప్రధాన ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ఫుడ్ స్టాళ్లు పెట్టాలని, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ శ్రీభరత్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంథర ప్రసాద్, కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇతర ఉన్నతాకారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# కృష్ణానదీ జలాల వివాదానికి పరిష్కారం లభిస్తుందా

కృష్ణానదీ జలాల వివాదానికి పరిష్కారం లభిస్తుందా. కృష్ణా ట్రైబ్యునల్2 తీర్పు రాష్ట్రాల మధ్య సమస్యను పరిష్కరిస్తుందా? అనే చర్చ వాడివేడిగా జరుగుతోంది. ఇలాంటి తరుణంలో పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం, ఏపీ ప్రతిపాదించిన గోదావరినల్లమలసాగర్ ప్రాజెక్టు గురించి తెలంగాణలోని అధికార, విపక్షాల మధ్య వాదోపవాదాలు జరుగుతున్నాయి. కృష్ణా బేసిన్‌లో పరిస్థితిని గమనిస్తే ట్రైబ్యునల్ తీర్పు తరవాత కూడా నీటి వినియోగంలో తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, అవగాహన కీలకమని అర్థమవుతుం. కృష్ణాబేసిన్‌లోని రెండు ప్రధాన ప్రాజెక్టులు ఉమ్మడిగానే ఉన్నాయి. వీటిని కృష్ణానదీ యాజమాన్య బోర్డుకు అప్పగించి దశాబ్దం దాటినా, నీటి వినియోగంలో వివాదాలు కొలిక్కి రాలేదు సరికదా, బోర్డు పనితీరు నామమాత్రమే అవుతోం. బచావత్ ట్రైబ్యునల్ కృష్ణా బేసిన్‌లో 75శాతం నీటి లభ్యతను(2130 టీఎంసీలను) పరిగణనలోకి తీసుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీలు కేటాయించిం. 2000 మే తరవాత ఈ తీర్పును సమీక్షించి, నీటి లభ్యత ఎక్కువగా ఉంటే పంపిణీ చేయడానికీ అవకాశం క్పంచిం. తదనుగుణంగా 2004లో ఏర్పాటైన బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ 2013లో తుతీర్పు వెలువరించిం. బచావత్ ట్రైబ్యునల్ 75శాతం నీటి లభ్యత కింద చేసిన కేటాయింపులను కొనసాగిస్తూనే- 65శాతం నీటి లభ్యత(అయిదేళ్లలో మూడేళ్లు తప్పనిసరిగా ఉంటాయని అంచనా), 50శాతం సరాసరి నీటి లభ్యత కింద లెక్కగట్టిం. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకలకు కపి పంపిణీ చేసిన 2,130 టీఎంసీలకు మించి మరో 448 టీఎంసీలు కృష్ణాలో అందుబాటులో ఉన్నట్లు త్చేం. ఇందులో మహారాష్ట్రకు 81 టీఎంసీలు, కర్ణాటకకు 173 టీఎంసీలు కేటాయించడంతో పాటు ఆలమట్టి ఎత్తును 524.25 మీటర్ల వరకు అనుమతించిం. దీనివల్ల కర్ణాటకకు ఆలమట్టిలోనే 130 టీఎంసీల అదనపు వినియోగం ఉంటుం. 2130 టీఎంసీలకు మించి నీరు చేరినప్పుడు శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో 150 టీఎంసీలను నిల్వ చేసుకుని క్యారీ ఓవర్ స్టోరేజీకి ఉమ్మడి ఆంధ్రరిప్రదేశ్‌కు అవకాశం క్పంచిం. కానీ, ఏనాడూ క్యారీ ఓవర్ స్టోరేజీ కోసం నీటిని నిల్వ చేయలేదు. అయితే, బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఇందులో మార్పులు చేసిం. క్యారీ ఓవర్‌లో 30 టీఎంసీలను 65శాతం నీటి లభ్యత కింద; మిగతా 120 టీఎంసీలను సరాసరి కింద ఇచ్చిం. దీనివల్ల 2,130 టీఎంసీలకు మించి వచ్చినప్పుడు నిల్వ చేసుకునే అవకాశం కోల్పోవడమే కాదు, 2,384 టీఎంసీలకు మించి వస్తే కానీ ఉమ్మడి ఏపీకి బ్రిజేష్ ట్రైబ్యునల్ 2013లో ఇచ్చిన కేటాయింపులు కార్యరూపం దాల్చవు. ఆలమట్టి ఎత్తుకు అనుమతించడంతో జూరాల, శ్రీశైలంలోకి ప్రవాహం జాప్యమవుతోం. బచావత్ కేటాయింపులకు మించి బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఇచ్చిన నీటిని కర్ణాటక, మహారాష్ట్రలు వాడుకున్న తరవాతే క్యారీ ఓవర్ కింద కేటాయించిన జలాలు అందుబాటులోకి వస్తాయని ఇక్కడ గుర్తించా. కాబట్టి, ఈ నిర్ణయం తమకు నష్టదాయకమంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో తీర్పు అమలు నిచిపోయిం. పునర్విభజన తరవాత తెలంగాణ కూడా ఈ వ్యాజ్యంలో భాగమైం. రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టుల వారీగా కేటాయింపులను నిర్ణయించే బాధ్యతను బ్రిజేష్ ట్రైబ్యునల్‌కే కేంద్రం అప్పగించిం. మొత్తం నీటిలో ఏ రాష్ట్ర వాటా ఎంతన్న త్చేన తరవాతే... ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు; తక్కువ నీటి లభ్యత ఉన్నప్పుడు ఎంతమేర జలాలను వినియోగించుకోవాలన్నది ట్రైబ్యునల్ నిర్ధారిస్తుం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు బచావత్ ట్రైబ్యునల్ కేటాయించిన 811 టీఎంసీలకు తోడు బ్రిజేష్ ట్రైబ్యునల్ మరో 194 టీఎంసీలు కేటాయించిం. వీటికి పోలవరం ద్వారా కృష్ణాలోకి మళ్లించే 80 టీఎంసీలలో నాగార్జునసాగర్ ఎగువన వినియోగించుకోవడానికి అవకాశమున్న 45 టీఎంసీలు జతకస్తే మొత్తం 1,050 టీఎంసీలు అవుతుం. వీటిలో ఏ రాష్ట్ర వాటా ఎంతన్న ప్రస్తుతం విచారణ చేపడుతున్న కృష్ణా ట్రైబ్యునల్-2 తేల్చాల్సి ఉం. ఈ తీర్పు రెండు తెలుగు రాష్ట్రాలకు కీలకం కానుం.పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై జరుగుతున్న చర్చలో గోదావరి నుంచి కృష్ణాలోకి మళ్లించే 45 టీఎంసీల నీటి వినియోగం అంశం ప్రధానమైనది. రోజూ ఒకటిన్నర టీఎంసీల వినియోగంతో 60 రోజుల్లో 90 టీఎంసీల నీటిని మళ్లించేలా ఈ పథకాన్ని 2015లో చేపట్టారు. చిన్ననీటి వనరులకు కేటాయింపు ఉండీ వినియోగించుకోని 45 టీఎంసీలనూ; గోదావరి నుంచి కృష్ణాలోకి మళ్లించే నీటిలో 45 టీఎంసీలనూ ఈ ప్రాజెక్టుకు కేటాయిస్తూ 2022 ఆగస్టు 18న తెలంగాణ ప్రభుత్వం జీవోఆర్‌టీ246 జారీ చేసింది. నిజానికి 1978 ఆగస్టులో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల మధ్య బెంగళూరులో ఓ ఒప్పందం కుదిరింది. ఇది గోదావరి జలవివాద ట్రైబ్యునల్(జీడబ్ల్యూడీటీ) అవార్డులో భాగమైంది. సింగూరు ప్రాజెక్టు వల్ల ముంపునకు గురయ్యే ప్రాంతంలో భూసేకరణ, పునరావాసం కర్ణాటక చేపట్టడం, దీనికయ్యే పరిహారాన్ని ఆంధ్రప్రదేశ్ చెల్లించడంతోపాటు పలు ప్రాజెక్టుల గురించీ అంగీకారం కుదిరింది. పోలవరానికి 150 అడుగులతో కేంద్ర జలసంఘం అనుమతి లభించిన తరవాత ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా బేసిన్‌లోకి మళ్లించే 80 టీఎంసీలను ఎలా వినియోగించుకోవాలో కూడా ఒప్పందం జరిగిం. ఇందులో కర్ణాటక, మహారాష్ట్రలు కపి 35 టీఎంసీలు... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 45 టీఎంసీలు వాడుకునేలా నిర్ణయించారు. గోదావరి నుంచి 80 టీఎంసీల నీటిని కృష్ణాలోకి మళ్లించడానికి అయ్యే పూర్తి ఖర్చును మాత్రం ఏపీ భరించ్సా ఉంటుం. గోదావరి జలాలపై అయిదు రాష్ట్రాల మధ్య పూర్తి అంగీకారం కురిన మూడు నెలల్లోగా పోలవరం డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించడానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించిం. 80 టీఎంసీల కంటే అధికంగా నీటిని మళ్లించే సందర్భంలోనూ, పై నిష్పత్తిలోనే పంపిణీ జరగాలని నిర్ణయించారు.నల్గొండ జిల్లాలో మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అంంచేందుకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ(ఎస్‌ఎల్‌బీసీ) నిర్మాణానికి 1982లో ప్రభుత్వం జీవో జారీ చేసిం. పోలవరం ద్వారా మళ్లించే 45 టీఎంసీలలో 30 టీఎంసీలను ఈ ప్రాజెక్టుకు కేటాయించాలని 1986 ఫిబ్రవరిలో కేంద్ర జలసంఘానికి ప్రతిపాదనలు పంపిం. అయితే, పోలవరం ప్రాజెక్టుకు తామింకా ఆమోదం తెలపలేదు కాబట్టి దీన్ని పరిశీలించలేమంటూ జలసంఘం అదే ఏడా ఆగస్టులో ప్రతిపాదనలను వెనక్కి పంపించేసిం. ఎస్‌ఎల్‌బీసీ కింద ప్రతిపాంచిన ఆయకట్టుకే 1995లో ఏఎంఆర్‌పీని ప్రభుత్వం చేపట్టిం. 2003 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తయ్యి ఆయకట్టుకు నీరందాయి. ఎత్తిపోతలు కాకుండా గ్రావిటీ ద్వారా నీరంంచడానికి 2005లో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు చేపట్టారు. 2009లో పోలవరానికి కేంద్ర జలసంఘం అనుమతి ఇచ్చిం. 2013లో అప్పటి ఇంజినీర్‌ఇన్‌చీఫ్ మురళీధర్ సారథ్యంలోని స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ 30 టీఎంసీలు ఎస్-ఎల్‌బీసీకి, మిగిలిన 15 టీఎంసీలు మిగులు జలాల ఆధారంగా చేపట్టిన ప్రాజెక్టుల కింద తాగునీటి అవసరాలకు కేటాయించాలని సిఫార్సు చేసిం. అయితే, దీని ఆధారంగా ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులూ జారీ చేయలేదు. కానీ, అదే ఏడాది ఆగస్టులో జూరాల నుంచి 70టీఎంసీల నీటిని మళ్లించేలా డీపీఆర్ తయారీకి ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర విభజన తరవాత జూరాల నుంచి కాకుండా శ్రీశైలం నుంచి నీటిని మళ్లించేలా పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతలను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. మరోవైపు, పోలవరం ద్వారా మళ్లించి నాగార్జునసాగర్ ఎగువన వాడుకోవడానికి ఉద్దేశించిన 45 టీఎంసీలను తమకు ఇవ్వాలని కృష్ణా బోర్డుకూ, కేంద్ర జలసంఘానికీ విజ్ఞప్తి చేసింది. ఆ మేరకు కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ బజాజ్ నేతృత్వాన కమిటీ ఏర్పాటైంది. కానీ నీటి కేటాయింపులను తేల్చాల్సింది ట్రైబ్యునలే తప్ప, కమిటీలు కాదని ఏపీ వాంచడంతో బజాజ్ కమిటీ సిఫార్సులు చేయలేదు. దాంతో, పోలవరం ద్వారా మళ్లించే నీటిలో వాడుకునే 45 టీఎంసీలలో ఏపీ, తెలంగాణాల వాటాలను తేల్చే బాధ్యతను బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్‌కే కేంద్రం అప్పగించిం. చిన్ననీటి వనరుల్లో తెలంగాణ 45 టీఎంసీలు వాడుకోవడం లేదన్నదానిపై ఏపీఅభ్యంతరం వ్యక్తం చేసిం. కృష్ణాబేసిన్‌లో తెలంగాణకు చిన్ననీటి వనరుల కింద 89.15 టీఎంసీల కేటాయింపులే ఉండగా, ‘మిషన్ కాకతీయ’ కింద చెరువులు అభివృ చేసిందని, ఇందుకోసం బేసిన్‌లో పనులు చేపట్టి నీటి వినియోగ సామర్థ్యాన్ని 149.56 టీఎంసీలకు పెంచిందంటూ బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ దృష్టికి ఏపీ తీసుకెళ్లిం. ఇందుకోసం ఇచ్చిన 420కి పైగా జీఓలను సమర్పించిం. ఈ నేపథ్యంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 1050 టీఎంసీలపై ట్రైబ్యునల్ ఇచ్చే తీర్పు కీలకం కానుంది.

# చంద్రబాబు - పవన్‌లకు పని తగ్గిస్తున్న జగన్..!అమరావతి:

వైసీపీ అనేత జగన్ మారుతాడేమో, ప్రజల్లో ఆయనపై సానుభూతి పెరుగుతుందేమో అని కూటమి నాయకులు పలుసార్లు భావిస్తూ వచ్చారు. అందుకే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా తరచుగా జగన్ మళ్లీ వస్తే అనే మాట ప్రస్తావిస్తున్నారు. మళ్లీ రానివ్వొద్దంటూ చంద్రబాబు ప్రజలకు చెబుతున్నారు. ఇక వైసీపీని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి అకారంలోకి రాకుండా చేస్తానని పవన్ కళ్యాణ్ కూడా స్పష్టం చేస్తున్నారు. కూటమిని ఎలా ముందుకు తీసుకెళ్లాలో తనకు తెలుసని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే వీరిద్దరూ ఇంతగా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో, జగన్ వైఖరిని గమనిస్తున్న వారు మాత్రం ఇక అంత కష్టపడ్సాన అవసరం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. ఎందుకంటే జగన్ తన రాజకీయ గ్రాఫ్‌ను తానే తగ్గించుకుంటున్నారనే అభిప్రాయం బలంగా వినిపిస్తోం. ముఖ్యంగా కీలకమైన రాజధాని అంశంలో చేసిన తప్పులకు ఆయనే మూల్యం చ్లెంచుకుంటున్నారు. గుంటూరు, విజయవాడ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వైసీపీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిం. దీనికి ప్రధాన కారణం అమరావతి అంశమేనని పార్టీ నేతలకే తెసినా, జగన్ మాత్రం అర్థం చేసుకోలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. నిజానికి చంద్రబాబు అయినా, ఇతర నాయకులు అయినా తప్పులు జరిగితే వాటిని సరిద్దుకుంటున్నారు. 2018కి ముందు ప్రత్యేక హోదా అవసరం లేదని చెప్పిన చంద్రబాబు, తర్వాత ప్రజల్లో తన గ్రాఫ్ తగ్గుతోందని గ్రహించి వెంటనే దిశ మార్చుకున్నారు. కేంద్రంతో పోరాటానికి దిగారు. అ ఫతమిచ్చిందా లేదా అన్నది పక్కన పెడితే, ఎన్నికలకు ముందు



ప్రత్యేక హోదా కోసం కేంద్రంతో పోరాడిన విషయం వాస్తవం. ఆ తర్వాత రాజకీయ అవసరాలు గుర్తించి మళ్లీ బీజేపీతో చేతులు కపి అకారంలోకి వచ్చారు. అంటే రాజకీయాల్లో తప్పులు చేసినా వాటిని సరిద్దుకోవడం నాయకులకి ఉండ్సాన ముఖ్యమైన లక్షణం. కానీ ఈ తరహా వ్యూహం, తప్పులు ఒప్పుకుని మారే గుణం జగన్‌లో ఎక్కడా కనిపించడం లేదన్నది ప్రధాన విమర్శ. పైగా తాను చేసిందే సరైనదన్న భావనతోనే ఆయన కొనసాగుతున్నారు. అందుకే మరోసారి అమరావతిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ అన్నింటిని గమనించిన తర్వాత, జగన్ ఇక మారడు అనే అభిప్రాయం ప్రజల్లో బలంగా పాతుకుపోతోం. దాంతో కొంతమేర ఉన్న సానుభూతి కూడా క్రమంగా తగ్గిపోతోం. ఈ పరిస్థితిని బట్టి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు జగన్ గురించి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత సంస్కృతికి దర్పణంగా లైట్ హౌస్ ఫెస్టివల్

**-లైట్ హౌస్ పర్యాటకం మంచి ఆలోచన - ఇలాంటి ఉత్సవాలతో స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం - భారత గౌరవ మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు - కనుల విందుగా విఖాఖ తీరంలో లైట్ హౌస్ ఉత్సవాలు ప్రారంభం**



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న అద్భుతమైన తీరప్రాంతం, ఇక్కడి విశిష్ట సంప్రదాయాలు దేశానికే గర్వకారణమని, అటువంటి సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పేలా విశాఖపట్నంలో ‘లైట్‌హౌస్ ఫెస్టివల్ 2026’ నిర్వహించడం అభినందనీయమని భారత గౌరవ మాజీఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. కేంద్ర జలరవాణా, ఓడరేవుల మంత్రిత్వ శాఖ, లైట్‌హౌస్‌ల డైరెక్టరేట్ జనరల్ సంయుక్తంగా విశాఖ తీరంలోని ఎంజీఎం పార్కులో నిర్వహించిన లైట్ హౌస్ ఫెస్టివల్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని 17 లైట్‌హౌస్‌లలో ఇప్పటికే 10 ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత పర్యాటకానికి కొత్త గుర్తింపు లభించిందని చెప్పారు. ఏపీలోని వంటకాలు, ఆచారాలు, జీవనశైలి పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. 2023లో గోవా, 2024లో పూరీ తర్వాత.. ఈ ప్రతిష్టాత్మక పండుగకు బంగాళాఖాతపు ముఖద్వారమైన విశాఖపట్నం వేదిక కావడం రాష్ట్ర పర్యాటక రంగానికి లభించిన పెద్ద గౌరవమని ఆయన అభివర్ణించారు. దేశవ్యాప్తంగా లైట్‌హౌస్ పర్యాటక కేంద్రాలు 6 నుండి 75కు పెరగడం, సందర్శకుల సంఖ్య 4 లక్షల నుండి 20 లక్షలకు (ఐదు రెట్లు) చేరుకోవడం మంచి విషయమన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న మెగా కార్నివాల్, హస్తకళల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని ఆయన అన్నారు. “భారతదేశానికి 11,000 కిలోమీటర్లకు పైగా సుదీర్ఘ తీరప్రాంతం ఉంది. ఈ తీరంలో 205 లైట్‌హౌస్‌లు (దీపస్తంభాలు) పర్యాటకులకు అద్భుతమైన అనుభూతిని అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. కేంద్ర ఓడరేవులు, జలరవాణా మంత్రిత్వ శాఖ, లైట్‌హౌస్‌ల డైరెక్టరేట్ జనరల్ సంయుక్తంగా 75 లైట్‌హౌస్‌లను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆకర్షించడానికి ఇక్కడ మ్యూజియంలు, లైట్ అండ్ సౌండ్ షోలు, యాంఫీ థియేటర్లు, కెఫెటేరియాలు వంటి అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం అభినందనీయం దీని ఫలితాలు దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తున్నాయి. లైట్‌హౌస్ పర్యాటక మౌలిక సదుపాయాలు 6 ప్రాంతాల నుండి 75 ప్రాంతాలకు విస్తరించాయి. అదేవిధంగా, సందర్శకుల సంఖ్య 4 లక్షల నుండి 20 లక్షలకు, అంటే ఐదు రెట్లు పెరగడం మంచి విషయం. ” అని చెప్పారు. “జాతీయ స్థాయిలో ఇలాంటి ఉత్సవాల ద్వారా లైట్‌హౌస్ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన కేవలం మూడేళ్ల కిందే పురుడు పోసుకున్నప్పటికీ, చాలా ప్రాచుర్యం పొందింది. ఇది మన సముద్ర తీర వారసత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా, పర్యాటక రంగానికి ఊతాన్నిస్తూ స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతుంది. ఇలాంటి ఉత్సవాలు లైట్‌హౌస్ పర్యాటకానికి కొత్త జవజీవాలను అందించడమే కాకుండా, పర్యాటక రంగంలోని భాగస్వాములందరి మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రాంతీయ సాంస్కృతిక ప్రదర్శనలు, కళలు, హస్తకళల మార్కెట్లు, లైట్‌హౌస్‌ల విద్యుత్ దీపాల అలంకరణ వంటి అంశాలను చేర్చడం అభినందనీయం. ఇది స్థానిక తీరప్రాంత సంస్కృతిని ప్రోత్సహిస్తూ ఆర్థిక అభివృద్ధికి కూడా తోడ్పడుతుంది.” అని వెంకయ్యనాయుడు చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర జలరవాణా, ఓడరేవుల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్, ఆంధ్రప్రదేశ్ పర్యాటఖశాఖ మంత్రి కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

విశాఖపట్నం: విశాఖ నగరాన్ని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ‘గ్లోబల్ సిటీ’గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సాంఘిక సంక్షమం, దివ్యాంగ మరియు వయోవృద్ధుల సంక్షమం, సచివాలయం మరియు గ్రామ వాలంటీర్ శాఖ మాత్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశం మరియు ‘విశాఖ ఉత్సవ్ణ ఏర్పాట్ల సమీక్షలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం



జిల్లా కలెక్టర్ కార్యాలయ విసి హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీఅబశ్రీశ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ తో కలసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నగరంలో అక్కడక్కడా వినిపిస్తున్న శానిటేషన్ సమస్యలపై మంత్రి స్పందించారు. జనవరి చివరి నాటికి ‘లెగసీ వేస్ట (పాత వ్యర్థాలు) పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని నియమించుకోవాలని, మహిళల భద్రత కోసం నగరాన్ని చీకటి ప్రాంతాలు లేని ‘ఇల్యుమినేషన్ సిటీ’గా మార్చాలని సూచించినట్లు తెలిపారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభానికి ముందే ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా 6 రేడియల్ రోడ్ల నిర్మాణాన్ని మే లేదా జూన్ నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ పనులను ప్రతి 15 రోజులకోసారి కలెక్టర్ సమీక్షస్తారని పేర్కొన్నారు. విశాఖ వైభవాన్ని చాటిచెప్పేలా ఈ నెల 24 నుండి 31 వరకు 8 ప్రధాన ప్రాంతాల్లో విశాఖ ఉత్సవ్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కేవలం నగరంలోనే కాకుండా అరకు, అనకాపల్లి ప్రాంతాల్లో కూడా ఈవెంట్స్ ఉండేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. సంక్షమ హాస్టళ్ల అభివృద్ధికి సుమారు రూ. 263 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ప్రతి హాస్టల్‌లో ఆర్.వో ప్లాంట్లు, సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, పారిశుధ్యం కోసం ప్రత్యేకంగా అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన బోణీల చరణ్ అనే విద్యార్థికి ‘గులియన్ బ్యారీ సింద్రోమ్ణ సోకగా, ప్రభుత్వం రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించి, మెరుగైన వైద్యంతో ప్రాణాలు కాపాడిన ఉదాహరణను ఈ సందర్భంగా గుర్తుచేశారు. పేదల వైద్యం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మార్చి లోపు పెండింగ్‌లో ఉన్న 8 గ్రామాల రీ-సర్వే పూర్తి చేయడం, సచివాలయాలకు ఇంటర్నెట్, స్టేషనరీ కోసం నెలకు రూ. 1000 కేటాయింపు, ట్రాన్స్ జెండర్లను జీవిఎంసీలో శానిటరీ వర్కర్లుగా నియమించి వారికి ఉపాధి కల్పించడం, పారిశ్రామిక ప్రాంతాల్లో కాలుష్య నివారణకు టార్పాలిన్ల వినియోగంపై నిఘా పెట్టడం, పార్టీలకు, కులమతాలకు, అతీతంగా ప్రతి లబ్ధిదారునికి ‘సూపర్ సిక్స్ణ పథకాలు అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

విశాఖపట్నంలో వాయు కాలుష్య నియంత్రణకు ముమ్మర చర్యలు : జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్

నగరంలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపడుతోందన్నారు. కాలుష్య నియంత్రణ కోసం విశాఖపట్నం పోర్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, రవాణా శాఖ మరియు పరిశ్రమల శాఖ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. కాలుష్య నిబంధనలను ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై భారీగా జరిమానాలు విధిస్తున్నారని, ఇప్పటివరకు సుమారు 4 నుండి 5 కోట్ల రూపాయల వరకు ఫైన్లు వసూలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. గత 15 రోజుల్లో గాలిలో కాలుష్య కారకాల స్థాయి గణనీయంగా తగ్గినట్లు పేర్కొన్నారు. గతంలో 350 వరకు ఉన్న కాలుష్య స్థాయి ఇప్పుడు 107 కు తగ్గినట్లు కలెక్టర్ తెలిపారు. రవాణా శాఖ మరియు ఆర్టీసీ సంయుక్తంగా బస్సులను, ఇతర వాహనాలను కాలుష్య పరీక్షల కోసం నిరంతరం తనిఖీ చేస్తున్నాయని, నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. విశాఖ పోర్ట్ నుండి బొగ్గు మరియు ఇతర ముడి పదార్థాల రవాణా సమయంలో కాలుష్యం వ్యాపించకుండా వాటిని టార్పాలిన్లతో కప్పి ఉంచాలని, ఉల్లంఘించిన లారీలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా 10 ప్రాంతాలలో వాయు నాణ్యతను కొలిచే మానిటరింగ్ స్టేషన్లు ఉన్నాయని, కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. అనకాపల్లి నుండి తగరపువలస వరకు విశాఖ నగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.

# చిన్నారుల సమగ్ర అభివృద్ధే ధ్యేయం



పార్వతీపురం: చిన్నారుల ఆరోగ్యం, విద్య సర్వతోముఖాభివృద్ధిపై రాజీలేని పోరాటం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, మౌలిక సదుపాయాలు, పిల్లల హాజరు శాతంపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారులకు కలెక్టర్ పలు మార్గదర్శకాలు జారీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరు కాని పిల్లల వివరాలను ప్రతిరోజూ సేకరించాలని. దీనిపై ఎప్పటికప్పుడు డేటా అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అర్హులైన పిల్లలంతా అంగన్‌వాడీ సేవలు పొందేలా 100శాతం లక్ష్యమన్ని సాధించాలని తెలిపారు. నిర్దేశించిన కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆధారంగా ప్రతి అధికారి తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో తప్పనిసరిగా శుభ్రమైన మరుగుదొడ్డు, సురక్షితమైన తాగునీరు, ఆధునిక కిచెన్ షెడ్లు ఉండాలని స్పష్టం చేశారు. వీటి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడే ప్రత్యేకమైన ఆటలు ఆడించాలని, చిన్నారుల వికాసం, వస్త్రధారణ బాగుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలు సాధ్యమైనంత వరకు టీ-షర్టులు ధరించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల ఆధార్ కార్డుల్లో ఉన్న తప్పులను వెంటనే సరిచేయాలని, నమోదు ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకూడదని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఐసిడిఎస్ పీడీ డాక్టర్ టి.కనకదుర్గ, సిడిపిఒలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హైపర్‌సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో కీలక ముందడుగు

**-యాక్టివ్లీ కూల్డ్ స్క్రామ్‌జెట్ ఫుల్ స్కేల్ కంబస్టర్ పరీక్ష విజయవంతం - 12 నిమిషాల పాటు డీఆర్‌డీఎల్ ప్రయోగశాలలో పరీక్షించిన శాస్త్రవేత్తలు**



హైదరాబాద్: స్వదేశీ పరిజ్ఞానంతో హైపర్‌సోనిక్ క్షిపణులను అభివృద్ధి చేసే దిశగా రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో) కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ల్యాబొరేటరీ(డీఆర్‌డీఎల్) అభివృద్ధి చేసిన 'యాక్టివ్లీ కూల్డ్ స్క్రామ్‌జెట్ ఫుల్ స్కేల్ కంబస్టర్'ను విజయవంతంగా పరీక్షించింది. కంచన్‌బాగ్ మిస్సైల్ కాంప్లెక్స్ ప్రయోగశాలలోని అత్యాధునిక స్క్రామ్‌జెట్ కనెక్ట్ పైప్ టెస్ట్(ఎస్‌సిపిటీ) ఫెసిలిటీలో ఈ గ్రౌండ్ టెస్టును నిర్వహించారు. ఇంజిన్ కంబస్టర్‌ను ఏకధాటిగా 12 నిమిషాలకు పైగా పనిచేయించి దాని సామర్థ్యాన్ని పరీక్షించారు. గతేడాది ఏప్రిల్ 25న నిర్వహించిన సబ్‌స్కేల్ పరీక్షలు విజయవంతమయ్యాక.. పూర్తిస్థాయి ఇంజిన్‌ను ఇంత సుదీర్ఘ సమయం పరీక్షించడం ఇదే మొదటిసారి. ధ్వని కంటే ఐదు రెట్లు ఎక్కువ వేగంతో.. గంటకు సుమారు 6100 కిలోమీటర్లకు పైగా ప్రయాణించే సామర్థ్యం హైపర్‌సోనిక్ క్షిపణుల సొంతం. వాటిల్లో సూపర్‌సోనిక్ కంబషన్ సాంకేతికతను ఉపయోగిస్తారు. గాలిలోని ఆక్సిజన్‌ను గ్రహించి ఇంధనాన్ని మండిస్తూ సుదీర్ఘ దూరం ప్రయాణించడం వాటి ప్రత్యేకత. అతివేగంగా ప్రయాణించేటప్పుడు వెలువడే తీవ్రమైన వేడిని తట్టుకోవడానికి ఇందులో అత్యాధునిక యాక్టివ్ కూలింగ్ సాంకేతికతను వాడతారు. ఈ చరిత్రాత్మక విజయంపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, డీఆర్‌డీవో ఛైర్మన్ డాక్టర్ సమీర్ వి.కామత్ హర్షం వ్యక్తం చేశారు.

# పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలని ధర్నా




విశాఖపట్నం : పెన్షనర్లకు నష్టం చేకూర్చే పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలంటూ విశాఖపట్నం జీవిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ కె.రామాంజనేయులు, కన్వీనర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలని, 8వ పే కమిషన్‌ను 2026 జనవరి ఒకటి నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2025 నవంబర్ 3న కేంద్ర ప్రభుత్వం 8వ పే కమిషన్ టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ని, ఛైర్మన్, సభ్యులను ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిపై నివేదిక ఇచ్చేందుకు 18 నెలల సమయం ఇచ్చిందన్నారు. కానీ, నేషనల్ కౌన్సిల్ జెసిఎం, టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో చేర్చాలని ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. ప్రస్తుత పెన్షనర్లతో సహా కేంద్ర పెన్షనర్లందరికీ 8వ పే కమిషన్ వర్తింపచేస్తామని ఇచ్చిన హామీని టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో చేర్చకపోవడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లు 2025లో భాగంగా సిసిఎస్ పెన్షన్ రూల్స్‌కి చట్ట సవరణలు చేసిందని గుర్తు చేశారు. ఇది పెన్షనర్లలో కొత్త, పాత అనే విభజన తెస్తుందని, ప్రస్తుత పెన్షనర్లకు నష్టం కలిగిస్తుందని, నూతన చట్టం పెన్షన్ రూల్స్‌కు ఏ మార్పులైనా, ఎప్పటి నుంచైనా అమలు చేసే విశేష అధికారాన్ని ప్రభుత్వానికి దఖలుపరుస్తుందన్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు వ్యతిరేకమని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జాతీయ కౌన్సిల్ సభ్యులు పి.మణి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం, డిఫెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ రెడ్డి వెంకటరావు, వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు సురేష్, టిఎన్‌టియుసి నాయకులు నాగార్జున, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకరరావు, నాయకులు ఆంజనేయులు, ఎంఆర్‌డి.రాజు, పి.బాబ్జి, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# బయోటెక్నాలజీ రంగంలో నవ శకం

**-అంటువ్యాధుల విముక్తి నుంచి వ్యక్తిగత వైద్యం వైపు భారత్ అడుగులు - కేంద్రమంత్రి జితేంద్ర సింగ్**




హైదరాబాద్: భారతదేశం వైద్య, ఆరోగ్య రంగంలో సరికొత్త, అత్యాధునిక దశలోకి ప్రవేశించిందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ అన్నారు. కొన్ని దశాబ్దాలుగా కేవలం అంటువ్యాధులతో పోరాడిన భారత్.. ఇప్పుడు మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్, జీనోమ్ సీక్వెన్సింగ్, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి అత్యాధునిక చికిత్సల వైపు వేగంగా దూసుకుపోతుందన్నారు. పరిశోధనశాలల్లో జరిగే ప్రయోగాలు నేరుగా రోగికి ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని శాస్త్రవేత్తలకు ఆయన సూచించారు. హైదరాబాద్ ఉప్పల్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్ (సీడీఎఫ్‌డీ)లో రెండు బయోటెక్నాలజీ విభాగాలకు ఆయన శ్రీకారం చుట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ 'సమర్థ్'కు శంకుస్థాపన చేయడంతో పాటు ఐడియానా-సీడీఎఫ్‌డీ టెక్నాలజీ ఇంక్యుబేటర్‌ను ప్రారంభించారు. ఇప్పటికే ఈ కేంద్రం 12 అంకుర సంస్థలకు చేయూతనిస్తోంది. సుమారు రూ.15 కోట్లకు పైగా నిధులను సేకరించింది. బయోటెక్ రంగంలో ఇది సరికొత్త అధ్యాయమని కేంద్రమంత్రి అన్నారు. ఈ సందర్భంగా అరుదైన వ్యాధుల నిర్ధారణ, పరిష్కారాలపై నిపుణులతో ప్రత్యేకంగా చర్చించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యానికి అనుగుణంగా యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దమే తమ ధ్యేయమని చెప్పారు. సమావేశంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డీబీటీ) కార్యదర్శి డాక్టర్ రాజేశ్ ఎస్ గోఖలే, సీడీఎఫ్‌డీ డైరెక్టర్ ఆచార్య ఉల్లాస్ కొల్థూర్ తదితరులు పాల్గొన్నారు. మధుమేహ బాధితుల కోసం సహజ స్వీటెనర్ 'నెక్సాస్వీట్', చర్మ వ్యాధుల బాధితుల కోసం 'బొకుజెల్' వంటి వినూత్న ఉత్పత్తులను ప్రదర్శించారు.

# కోకో ధరల విధానాన్ని ప్రకటించాలి

**-ఎపి కోకో రైతుల సంఘం**




అమరావతి: రాష్ట్రంలో కోకో గింజలకు ధర విధానాన్ని ప్రకటించాలని, అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించి, ధర నిర్ణయించి కోకో గింజలను కంపెనీలు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులకు సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ డిజిపి ఎబి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కోకో గింజలను కొనుగోలు చేసే సంస్థలు సిండికేట్‌గా మారి అంతర్జాతీయ మార్కెట్ ధరలు ఉన్నా కూడా తక్కువ ధరను రైతులకు చెల్లిస్తున్నారని చెప్పారు. దేశీయ అవసరాలకు కావాల్సిన కోకో గింజలు 20 శాతం మాత్రమే ఉత్పత్తి జరుగుతుందని, 80 శాతం కోకో గింజలను, ఉత్పత్తులను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు చెప్పారు. కోకో ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు నామమాత్రంగా ఉండటంతో విదేశాల నుంచి వాటిని దిగుమతి చేసుకుని దేశీయంగా రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించడం లేదని చెప్పారు. కోకో దిగుమతులపై సుంకాలు పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ పామ్ గెలలకు ధర నిర్ణయిస్తున్న విధంగానే కోకో గింజలకు కూడా అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ధర విధానం లేకపోవడంతో కంపెనీల ఇష్టారాజ్యంగా మారిందని చెప్పారు. కోకో గింజలకు కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వకుండా మోసం చేసిన ఫలితంగా గతేడాది రూ.500 కోట్లు రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని రూ.50 ప్రోత్సాహం అందించిందని, లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోయేవారని చెప్పారు. ఈ ఏడాది సీజన్ ప్రారంభం నుంచి కిలో కోకో గింజలకు రూ.550లకు పైగా ధర ఉండగా, కంపెనీలు రూ.350 నుంచి కొనుగోళ్లు ప్రారంభించి, గత రెండు రోజుల కిందట రైతుల ఆందోళనల వల్ల రూ.400లకు పెంచినట్లు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు బల్లు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పి సుబ్రమణ్యేశ్వరరావు, పి అచ్యుతరామయ్య, బోళ్ల వెంకట సుబ్బారావు, కె సతీష్ బాబు, ఎం సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# 'రాజాసాబ్' టిక్కెట్ ధరల పెంపుపై హైకోర్టు అసహనం

**-మెమో అమలు నిలిపివేత.. - భవిష్యత్తులో ఇలాంటి ఉత్తర్వులు జారీ చేయరాదని ఆదేశాలు**



హైదరాబాద్: కొత్త సినిమా వస్తే టిక్కెట్ ధరల పెంపు వ్యవహారంలో ప్రతిసారి చివరి క్షణంలో, సెలవుల ముందు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుందని, ఎన్నిసార్లు చెప్పినా తీరు మారదా అంటూ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. టికెట్ ధరలను పెంచాలనుకుంటే నిబంధనల ప్రకారం చేసుకోవచ్చని, అంతేగానీ చట్టవిరుద్ధంగా మెమోల రూపంలో పెంచుకోవడానికి అనుమతించలేమంది. 'రాజాసాబ్' సినిమా టిక్కెట్ ధరలను వారంపాటు పెంచుకోవడానికి ఇచ్చిన మెమోను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. భవిష్యత్తులో వచ్చే కొత్త సినిమాలకు టిక్కెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిస్తూ ఎలాంటి మెమోలు జారీ చేయడానికి వీల్లేదని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత మెమో ద్వారా శుక్రవారం విక్రయించిన టిక్కెట్లను యథాతథంగా ఉంచవచ్చని, శనివారం నుంచి పాత ధరలనే వసూలు చేయాలని స్పష్టం చేసింది. 'రాజాసాబ్' సినిమాకు జనవరి 18వరకు టిక్కెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిస్తూ ఇచ్చిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన లంచ్ మోషన్ పిటిషన్‌పై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం మెమోలు జారీ చేస్తోందన్నారు. అధిక బడ్జెట్ అని చెప్పడం తప్ప దానికి సంబంధించి ఆడిటింగ్ నివేదికలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. నిర్మాతలు, బుక్‌మై షో తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసినపుడు టిక్కెట్ ధరలను పెంచుకోవడానికి ప్రభుత్వ అనుమతి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే 3 లక్షల టిక్కెట్లు విక్రయించామని, ఆ సొమ్మును వెనక్కి ఇవ్వాలంటే ప్రేక్షకులు థియేటర్లను ధ్వంసం చేసే అవకాశం ఉందన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి టిక్కెట్ ధరల పెంపునకు సంబంధించి జారీ అయిన జీవో 120 ప్రకారమే నడుచుకోవాలని ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును ప్రభుత్వం, డివిజన్ బెంచ్ కూడా అమలు చేయాల్సిందేనని పేర్కొంది. జీవో 120పై సీజే ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులపై రివ్యూ వేసి, లేదంటే సుప్రీంకోర్టును ఆశ్రయించి వాటిని సవరించుకోవాలని, లేదంటే చట్టప్రకారం కొత్త జీవో జారీ చేసి టిక్కెట్ ధరలను ఇష్టానుసారం పెంచుకున్నా తమకు అభ్యంతరంలేదంది. ఇకపై సినిమాలకు అధిక ధరలు వసూలు చేయడానికి ఎలాంటి అనుమతులు ఉండవని సాక్షాత్తు మంత్రి ప్రకటించారని అయినా మళ్లీ ఎందుకు ఉత్తర్వులు ఇచ్చారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించారు. ప్రస్తుత మెమో జారీలో హైకోర్టు ఉత్తర్వులతోపాటు సినిమాటోగ్రఫీ నిబంధనల ఉల్లంఘన జరిగిందన్నారు. 'రాజాసాబ్' టిక్కెట్ ధరల పెంపుపై జారీ చేసిన మెమోను సస్పెండ్ చేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీచేశారు.

# ఫ్రాన్స్ అధ్యక్షుడితో జైశంకర్ భేటీ

**-పారిస్‌లో భారత్ - ఫ్రాన్స్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్‌తో జైశంకర్**



పారిస్: ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో విదేశీవ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ భేటీ అయ్యారు. ప్రపంచ పరిణామాలపై ఆయనతో చర్చించారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యంపట్ల మెక్రాన్ సానుకూలతను ఆయన ఎక్స్‌లో ప్రశంసించారు. ఫ్రాన్స్, లక్సెంబర్గ్‌లలో ఆరు రోజుల పర్యటనలో ఉన్న జైశంకర్.. ఫ్రాన్స్ రాయబారుల సమావేశంలోనూ ప్రసంగించారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతికత, ఇంధన వనరులు, అనుసంధానత వంటి అంశాలే ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. 'ఫ్రాన్స్ అధ్యక్షుడిని కలిసి ప్రధాని నరేంద్ర మోదీ తరపున శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉంది. సమకాలీన ప్రపంచ పరిణామాలు, మన వ్యూహాత్మక భాగస్వామ్యం పట్ల మెక్రాన్‌కు ఉన్న భావాలను అభినందిస్తున్నా' అని పేర్కొన్నారు. భారత్ పర్యటనకు మెక్రాన్.. వచ్చే నెలలో భారత్‌ను సందర్శించనున్నట్లు మెక్రాన్ ప్రకటించారు. ఢిల్లీలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో పాల్గొనేందుకు భారత్ రానున్నట్లు ఆయన తెలిపారు.

# అసంపూర్తి రోడ్డును పూర్తి చేయాలి



గాజువాక: అర్ధాంతరంగా వదిలేసిన తోకాడ సమ్మెక్క అపార్ట్‌మెంట్‌కు వెళ్లే దారిలో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ అపార్ట్‌మెంట్ వాసులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్రమణలను అడ్డుకోవాలని, ఎమ్మెల్యే స్పందించి తమకు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ప్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా కె.చిన్నం నాయుడు మాట్లాడుతూ, మూడు నెలల క్రితం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు 600 మీటర్ల రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, కొంతమేర పనులు చేపట్టారన్నారు అయితే రహదారి ఆక్రమణదారుల అభ్యంతరాలతో సంబంధిత కాంట్రాక్టర్ పనులు పూర్తిచేయకుండా మధ్యలోనే వదిలేశారని ఆరోపించారు. తక్షణమే ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జోక్యం చేసుకొని రోడ్డు పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ చౌదరి, అపార్ట్‌మెంట్ మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకొచ్చి ప్రజాసమస్యలు చర్చించరా?

### -జగన్‌పై మంత్రి రామనారాయణరెడ్డి ధ్వజం



అమరావతి: మీ పార్టీ ఎమ్మెల్యేలు దొంగచాటుగా అసెంబ్లీ రిజిస్టర్‌లో సంతకాలు చేయడానికి సిగ్గనిపించడం లేదా అని వైకాపా అధినేత వైఎస్ జగన్‌ను దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రశ్నించారు. సభకొచ్చి ప్రజా సమస్యలు చర్చించరు కానీ, వారి పన్నుల ద్వారా వచ్చే జీతాలు, భత్యాలు మాత్రం తీసుకుంటారా అని నిలదీశారు. నిజంగా మీకు ప్రజామద్దతు ఉందని భావిస్తే 11 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి, ఎన్నికలకు రావాలంటూ జగన్‌కు సవాలు విసిరారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అబద్ధాలు, నేర ఆలోచనలతో జగన్ రాజకీయ మనుగడ సాగించాలని చూస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికే అవమానకరమని దుయ్యబట్టారు. 'నోట్లో వేలుపెడితే కొరకలేనంత మృదువుగా, పాలు తాగే పసి పిల్లాడిలా జగన్ నటిస్తున్నారు. ఆయన కర్కశత్వాన్ని రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. వైకాపా ఐదేళ్ల పాలనలో డ్రగ్స్, గంజాయిని పెంచి పోషించారు. యువతను మత్తుకు బానిసలుగా చేశారు' అని ఆనం ఆరోపించారు. పూర్తికాని ప్రాజెక్టుల వద్ద శిలాఫలకాలతో ఫొటోలు దిగడం జగన్‌కే చెల్లిందని ఆనం రామనారాయణరెడ్డి ఎద్దేవా చేశారు. 'మీ ఐదేళ్ల హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు రెండు శాతమైనా చేయలేదు. హంద్రీ-నీవా ఒక్క అడుగూ ముందుకు సాగలేదు. కుప్పం దగ్గర సగం తవ్విన కాలువలో ట్యాంకర్‌తో నీళ్లు తెచ్చి పోసి.. గేట్ సెట్టింగ్ వేసి ఫొటోలు దిగారు. మీరు వెళ్లిపోయిన అర గంటలో ఆ సెట్టింగ్ కూడా తీసేశారు. తర్వాత కాళ్లు కడుక్కుందామన్నా అక్కడ నీళ్లు లేవు. పైపెచ్చు కుప్పానికి నీళ్లిచ్చినట్టు గొప్పలు చెప్పారు. చుక్కనీరు లేక దోర్నాల ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతుంటే వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశానని చెప్పడానికి సిగ్గుగా లేదా?' అని మంత్రి మండిపడ్డారు. కాటన్ తర్వాత ఏపీకి సాగునీరు ఇచ్చింది తానే అన్నట్టు విలేకరుల సమావేశంలో జగన్ నటించారని విమర్శించారు. అబద్ధాలతో పబ్బం గడపడమే జగన్, ఆయన పత్రిక సాక్ష పనని విరుచుకుపడ్డారు. 'వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమా రాలేదు. పైగా ఉన్న పరిశ్రమలను తరిమికొట్టారు. బనియన్లు, డ్రాయర్లు తయారుచేసే కంపెనీలు కూడా జగన్ అరాచకాలు భరించలేక ఏపీ నుంచి పారిపోయాయి' అని ఆనం ఉదహరించారు. 'గతంలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఎందుకు అని ప్రశ్నించిన జగన్.. ఇప్పుడు తనవల్లే ఆ విమానాశ్రయం నిర్మాణమైనట్లు చెబుతున్నారు. ఉత్తరాంధ్రకు అన్యాయం చేసిన ద్రోహి.. కూటమి ప్రభుత్వంలో అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి సిగ్గుపడాలి' అని వ్యాఖ్యానించారు.

# మోడల్ నియోజకవర్గంగా పిఠాపురం

### -యుద్ధ విద్యల అకాడమీ ఏర్పాటు చేస్తాం - గొడవలు సృష్టిస్తే సహించేది లేదు - పీఠికాపుర సంక్రాంతి ఉత్సవాల్లో డిసిఎం పవన్‌కల్యాణ్



కాకినాడ: పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చుదిద్దుతానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు'ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆర్ఆర్‌బిహెచ్ఆర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. పిఠాపురంలో ఏ చిన్న ఘటన జరిగినా దాన్ని విపరీతంగా వైరల్ చేస్తున్నారన్నారు. ఇక్కడ కులమతాల మధ్య గొడవలు సృష్టించాలని చూస్తే సహించేది లేదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంఎల్ఏ ఇంటికి వెళ్తే గాని పని అవ్వదనేలా ఉండకూడదని అన్నారు. మతాలకతీతంగా కేరళలో ఓనం పండుగలా రాష్ట్రంలో సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలన్నారు. శ్రమైక జీవన సౌందర్యానికి సంక్రాంతి వేదిక కావాలని ఆకాంక్షించారు. పులివెందులలో సొంత బాబాయిని చంపినా అది వార్త కాదని, పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది కొందరికి పెద్ద వార్త అవుతోందని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. జలజీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే కూటమి పాలనలో కేంద్రాన్ని ఒప్పించి రూ.24 వేల కోట్లు తీసుకొచ్చి పనులు ప్రారంభించామన్నారు. గత 18 నెలల్లో పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గతేడాది దాదాపు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు చేపడితే, ఈ ఏడాది రూ. 211 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. రూ.14 కోట్ల కామన్ గుడ్ ఫండ్స్ ద్వారా పిఠాపురంలోని దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, దేశంలోనే అత్యుత్తమ యుద్ధ విద్యల అకాడమీ పిఠాపురంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంఎల్‌సిలు హరిప్రసాద్, పద్మశ్రీ, కాకినాడ రూరల్ ఎంఎల్ఏ పంతం నానాజీ, ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వ భరత్, మాజీ ఎంఎల్ఏ వర్మ పాల్గన్నారు.

# కృష్ణా జలాల సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందాం

### -ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబుకు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి




హైదరాబాద్: 'తెలంగాణకు ఏం కావాలంటే.. నేను నీళ్లు కావాలనే అడుగుతా.. పక్క రాష్ట్రాలతో వివాదాలద్దు.. సామరస్యమే గొప్పది.. కృష్ణా జలాల సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందాం.. కూర్చొని మాట్లాడుకుందాం' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. 'తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి, రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఇందుకోసం పక్క రాష్ట్రంతో చర్చలు కొనసాగుతాయి. అది ఎపి అయినా, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర అయినా పరస్పర సహకారమే కోరుకుంటున్నాం' అని చెప్పారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఫ్యాబ్‌సిటీలో సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్‌కి లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా పరిష్కారం కోసం అందరూ సహకరించాలని ప్రతిపక్ష పార్టీలను కోరారు. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతుల విషయంలో అడ్డంకులు పెట్టవద్దని చంద్రబాబును రేవంత్ కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలేదని, దాంతో రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదని, ప్రజల ప్రయోజనాల కోసం, రైతుల ప్రయోజనాల కోసం ఆలోచిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రకాశ్‌గౌడ్, ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గన్నారు.

# మామిడికాయ ఆ వ్యాధికి దివ్యౌషధం..!



వేసవిలో పండిన మామిడిపండు చాలా రుచిగా ఉంటుంది. కానీ పచ్చి మామిడిలో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. అందుకే వేసవిలో మామిడి పండ్లను తినడానికి ఇష్టపడతారు.పచ్చి మామిడిలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పచ్చి మామిడిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, ఫైబర్, కాపర్, పొటాషియం, సోడియం వంటి పోషకాలు ఉన్నాయని గత సంవత్సరాలుగా వ్యవసాయ విజ్ఞాన కేంద్రం నియామత్‌పూర్‌లో పని చేస్తున్న హోమ్ సైన్స్ నిపుణుడు డాక్టర్ విద్యా గుప్తా తెలిపారు. పచ్చి మామిడి వల్ల అనేక రకాల వ్యాధులను దూరం చేస్తుందని ఆయన అన్నారు. ఉదర వ్యాధులకు పచ్చి మామిడి దివ్యౌషధం: డాక్టర్ విద్యా గుప్తా మాట్లాడుతూ పచ్చి మామిడిలో ఉండే విటమిన్ సి వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల మన శరీరాన్ని అనేక రకాల అంటు వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది. అంతే కాదు, పచ్చి మామిడి కడుపుకు కూడా చాలా మేలు చేస్తుంది. ఇది మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను కూడా బలపరుస్తుంది. పచ్చి మామిడి కడుపులో ఎసిడిటీ సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పచ్చి మామిడి కంటికి మేలు చేస్తుంది : పచ్చి మామిడిపండు తింటే ఎముకలు దృఢంగా ఉంటాయని డాక్టర్ విద్యా గుప్తా తెలిపారు. నిజానికి ఇందులో కాల్షియం పుష్కలంగా లభిస్తుంది. ఎముకలు ఆరోగ్యంగా మరియు దృఢంగా ఉండటానికి ఇది చాలా అవసరం. దీని రెగ్యులర్ వినియోగం ఎముక సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పచ్చి మామిడి ఎండాకాలం నుండి వడదెబ్బ నుండి రక్షిస్తుంది అని డాక్టర్ విద్యా గుప్తా తెలిపారు . పచ్చి మామిడి పన్నాను వినియోగిస్తే, హీట్ స్ట్రోక్ నుండి రక్షించడంలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. మీరు పచ్చి మామిడికాయ పచ్చడిని కూడా తినవచ్చు.

# తితిదే బోర్డు సభ్యత్వానికి జంగా కృష్ణమూర్తి రాజీనామా

### -సీఎం, తితిదే ఛైర్మన్‌కు రాజీనామా లేఖలు



అమరావతి: తితిదే ధర్మకర్తల మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను సీఎం చంద్రబాబు, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడులకు పంపినట్లు వెల్లడించారు. తిరుమలలో అతిథిగృహం నిర్మాణానికి స్థల కేటాయింపు పునరుద్ధరిస్తూ బోర్డు తీసుకున్న నిర్ణయంపై ఓ పత్రికలో వచ్చిన కథనాలు మనస్తాపం కలిగించడం వల్లే రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. జంగా కృష్ణమూర్తి విజయవాడలో విలేకర్లతో మాట్లాడారు. గతంలో రెండు సార్లు తిరుమలలో అతిథిగృహం నిర్మించేందుకు తనకు స్థలం కేటాయించారని, వైకాపా హయాంలో దాన్ని వ్యక్తిగతంగా కాకుండా ట్రస్టు పేరిట కేటాయించాలని కోరితే.. అప్పటి బోర్డు అందుకు అంగీకరించిందని చెప్పారు. రూ.60 లక్షలు చెల్లించిన తర్వాత, తాను తెదేపాలో చేరనున్నట్లు తెలియడంతో స్థల కేటాయింపును అప్పటి తితిదే అదనపు ఈవో ధర్మారెడ్డి రద్దు చేయించారని వెల్లడించారు. తెదేపా అధికారంలోకి వచ్చాక మళ్లీ అభ్యర్థిస్తే.. స్థలాన్ని కేటాయించేందుకు ప్రస్తుత బోర్డు గత ఏడాది ఆమోదం తెలిపిందని చెప్పారు. బోర్డు సభ్యుల్లో భానుప్రకాశ్‌రెడ్డి ఒక్కరే అభ్యంతరం చెప్పారని తెలిపారు. ఇప్పుడీ దస్త్రం సీఎం వద్ద ఉండగా, దీనిపై ఓ పత్రికలో కథనాలు వచ్చాయని, మనస్తాపం చెంది పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుకు, ప్రభుత్వానికి చెడ్డపేరు రాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మాలాంటి వాళ్లు తిరుమలలో ఉండటం ధర్మారెడ్డికి ఇష్టం లేదు.. 'గతంలో అతిథిగృహానికి స్థలం కేటాయింపు రద్దుకు ధర్మారెడ్డి కారణం. మాలాంటివాళ్లు అక్కడ ఉండటం ఆయనకు ఇష్టంలేదు. పైన ఎందరో ఇంద్రభవనాలు కట్టుకున్నారు. గత ప్రభుత్వంలో వేలంపాటల్లా పెట్టి.. కొండపై స్థలాలు కేటాయించారు. రియల్‌ఎస్టేట్ చేశారు. దీన్ని నేను వ్యతిరేకించాను. అందుకే ధర్మారెడ్డి నా ట్రస్టుకు స్థల కేటాయింపు రద్దు చేయించారు. ఆ ట్రస్టు ఛైర్మన్‌గా నేనే ఉంటాను. అతిథిగృహంలోని 12 గదులూ తితిదే ఆధీనంలోనే ఉంటాయి. నిర్వహణ మాత్రం ట్రస్టు చూస్తుంది. అదనంగా నిర్మించే మరో గది మాత్రమే ట్రస్టుకు ఉంటుంది' అని కృష్ణమూర్తి తెలిపారు. మరోపక్క, కృష్ణమూర్తి సీఎం చంద్రబాబును క్యాంప్ కార్యాలయంలో కలవనున్నారు.

# ఎండాకాలంలో కీరదోసను తీసుకుంటే...



కీరదోస కాయను తీసుకోవడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అందరికీ తెలిసే ఉంటుంది.. వేడి కారణంగా చాలా మంది హెల్త్ ప్రాబ్లమ్స్‌ని ఫేస్ చేస్తున్నారు.అదే విధంగా, తగినంత పోషకాలు అందించాలి. సమ్మర్‌లో రోజూ దోసకాయ తినడం మంచిది. ఇందులో పోషకాలు అనేక లాభాలను అందిస్తాయి.. సమ్మర్ లో కీరాను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం.. శరీరాన్ని లోపల్నుంచి కూడా చల్లబరచడం చాలా ముఖ్యం. హాట్ సీజన్ స్నాక్‌గా దోసకాయని తీసుకోవాలి. దోసకాయని తీసుకుంటే వేడిని తగ్గించాలి.. వడదెబ్బతో పాటు గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.. వేసవిలో ఈ కాయలు మనకు బాగా ఉపయోగపడతాయి.. ముఖ్యంగా డిహైడ్రేషన్ కు గురవ్వకుండా కాపాడుతుంది. వీటిలో 95 శాతం నీళ్లు ఉంటాయి.. ఇక శరీరానికి కావలసిన అన్ని పోషకాలు ఇందులో ఉంటాయి.. అంతేకాదు వీటిలో పొటాషియం, మెగ్నీషియం, సోడియం లోపం ఉన్నవారు కచ్చితంగా వారి ఆహారంలో దోసకాయని యాడ్ చేసుకోవాలి.. ఇంకా చెప్పాలంటే వేడిని తట్టుకొనేలా, ఎప్పుడు శరీరాన్ని హైడ్రేడ్ గా ఉండేలా చేస్తుంది.. ట్యాన్ రిమూవల్ గా కూడా పనిచేస్తుంది.. చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయ పడుతుంది.

# మధ్యాహ్నం భోజనం చేశాక నిద్రపోతున్నారా?



మధ్యాహ్నం భోజనం చేశాక నిద్ర ముంచుకోస్తుంది.. ఎంత కంట్రోల్ చేసుకున్నా కూడా నిద్ర వస్తుంది.. అయితే కొంతమంది మాత్రం నిద్రపోతారు.. మరి కొంతమంది మాత్రం నిద్రపోతే ప్రమాదకరమైన జబ్బులు వస్తాయని భయపడుతుంటారు..మధ్యాహ్నం నిద్ర పోవడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు వస్తాయో? నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..భోజనం అవ్వగానే నిద్ర రావడం సహజమే. అయితే నిపుణులు ఇలా మధ్యాహ్నం భోజనం అయ్యాక పడుకుంటే కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతున్నారు.. ముఖ్యంగా జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయాని చెబుతున్నారు.. భోజనం తిన్న వెంటనే పడుకుంటే జీర్ణ రసాలు తిన్న ఆహారంలో కలుస్తాయి.. దాంతో ఆమ్లత్వం ఏర్పడుతుంది.. అలా ఆమ్ల స్వభావం కారణంగా గొంతు మంట ఏర్పడుతుంది. కాబట్టి భోజనం చేసిన వెంటనే పడుకోకూడదు. అంతేకాకుండా భోజనం చేసిన వెంటనే పడుకోవడం వల్ల తీసుకున్న ఆహారం మొత్తం జీర్ణాశయం మీద ఒత్తిడి తెస్తుంది.. అప్పుడు జీర్ణం అవ్వదు.. జీర్ణ వ్యవస్థ పని తీరు తగ్గుతుంది.. అంతేకాదు గురక కూడా వస్తుందట.. అందుకే భోజనం అయ్యాక ఒక గంట తర్వాత పడుకుంటే ఎటువంటి సమస్యలు ఉండవు. భోజనం చేసిన వెంటనే పడుకుంటే హార్ట్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉందని ఇటీవల జరిగిన పరిశోధనల్లో తేలింది.. తిన్న వెంటనే ఒక పదినిమిషాలు వాక్ చెయ్యడం మంచిది.. ఆ తర్వాత అరగంట తర్వాత నిద్రపోవాలని నిపుణులు చెబుతున్నారు..

# రజకుల ఇళ్లకు పట్టాలివ్వాలి



విశాఖపట్నం: రజక వృత్తిదారుల సొంత ఇళ్లకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి, పట్టాలు మంజూరు చేయాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కంచరపాలెం బి ఎన్ ఆర్ ఆఫీస్ వద్ద ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం మల్లేశ్వరపు ఈశ్వరరావు అన్నారు. జి.కన్నయ్య అధ్యక్షతన సమావేశంలో మాట్లాడుతూ, జివిఎంసి 49వ వార్డు ఎఎస్ఆర్ నగర్ దోబీ ఘాట్ వద్ద 20 మంది రజక వృత్తిదారులు తమ కుటుంబాలతో అక్కడే వృత్తి చేస్తూ నివసిస్తున్నారన్నారు, వీరికి సొంతిల్లు లేకపోవడంతో అద్దింట్లో నివసించే ఆర్థికస్థోమత లేకపోవడంతో దోబీఘాట్‌లను ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో పాకలు, షెడ్లు వేసుకుని నివసిస్తున్నారన్నారు.వీరు ప్రస్తుతం నివసిస్తున్న ఇళ్లకు ప్రభుత్వం సర్వే చేసి, ఉచిత రిజిస్ట్రేషన్లు చేసి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఉచిత ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తులు చేసినా రెవెన్యూ అధికారులు స్పందించలేదన్నారు. ఈ నేపథ్యంలో తాము పాకలు వేసుకుని నివసిస్తున్న స్థలాలను గుర్తించి పట్టాలివ్వాలని కోరారు. అలాగే ఇక్కడ రజకసంఘం కోసం ప్రభుత్వం కేటాయించిన తొమ్మిది సెంట్ల బంజరు భూమి స్థలంలో వృత్తిదారులంతా తమ సొంత డబ్బులతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించుకుంటే, ప్రస్తుతం ఆ కమ్యూనిటీ హాల్‌కు మొగనాపు దేవుడు తమ భార్య పరదేశమ్మ పేరున బినామీ పత్రాలు సృష్టించి సొంతంగా వాడుకుంటున్నాడని, సంఘం సమావేశాలు జరుపుకొనివ్వకుండా ఆటంకం కలిగిస్తున్నాడన్నారు.

# సులువుగా బరువు తగ్గాలనుకుంటున్నారా?

బరువు తగ్గడం అంత తేలికైన పని కాదు. చాలా మందికి ఇది 'మిషన్ అసాధ్యం' లాంటిది. ఆరోగ్యకరమైన జీవనశైలితోపాటు జిమ్‌లో చెమటలు పట్టించడం, కఠినమైన డైట్ ఫాలో అయితే గానీ కోరుకున్న శరీరాకృతి సొంతం కాదు. డైట్, ఎక్సర్ సైజ్‌ల వల్ల బరువు తగ్గుతారని నిపుణులు ఎప్పుడూ చెబుతుంటారు. దానితో పాటు 7 గంటల నిద్ర కూడా అవసరం. అలాగే ఒత్తిడిని తగ్గించడం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటం వంటి ఆరోగ్యవంతమైన జీవనం అవసరం. వీటన్నింటితోపాటు ప్రతిరోజూ ఒక గ్లాసు ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగితే బరువు ఇట్టే తగ్గిపోవచ్చు. ఎండుద్రాక్షను సూపర్‌ఫుడ్‌గా చెప్పవచ్చు. ఎముకలను బలోపేతం చేయడం నుంచి రక్తపోటును తగ్గించడం, ఊపిరితిత్తులను నిర్విషీకరణ చేయడం, జీవక్రియను పెంచడం వరకు ఈ డ్రై ఫ్రూట్ బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగినప్పుడల్లా, అది మీ బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. అయితే ఎండుద్రాక్షను మాత్రమే తింటే సరిపోదు. వీటిని నీళ్లలో నానబెట్టిన తర్వాత తినాలి. ఎండు ద్రాక్షలో పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇది పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. ఫలితంగా అతిగా తినడం మానేస్తారు. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు కూడా తీపి పదార్థాలు తినాలనే కోరికను నివారిస్తుంది. ఎండుద్రాక్షలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి శక్తిని అందించడంలో సహాయపడతాయి. మరోవైపు ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు




శరీరంలో పేరుకుపోయిన అన్ని టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది శరీరానికి అవసరమైన ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను కూడా అందిస్తుంది. ఇది జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. ఒక పాన్‌లో 2 కప్పుల నీటిని మరిగించాలి. గ్యాస్‌ను ఆపివేసి ఆ నీరు గది ఉష్ణోగ్రతకు వచ్చే వరకు వేచి ఉండాలి. తర్వాత అందులో 1 కప్పు ఎండుద్రాక్షను నానబెట్టాలి. ఎండుద్రాక్షను కనీసం 8 గంటలపాటు నీటిలో నానబెట్టాలి. తర్వాత ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని మైక్రోవేవ్‌లో మళ్లీ వేడి చేయాలి. వీటిని రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం నిద్రలేచి ఈ ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగాలి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని రోజు ప్రారంభంలో తాగడం వల్ల బరువు సులభంగా తగ్గుతుంది.

# పళ్ళు తోముకోకుండా ఉదయాన్నే నీళ్లు తాగడం మంచిదేనా?




చాలా మంది ఉదయం బ్రష్ చేసిన తర్వాత మాత్రమే ఏదైనా తినడానికి, తాగడానికి ఇష్టపడతారు. బ్రష్ చేయకుండా నీటిని తాగితే మంచిదేనా? వైద్యుల ప్రకారం.. ఒక వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ 8 నుండి 10 గ్లాసుల నీరు తాగాలి. అయితే బ్రష్ చేసిన తర్వాతే నీటిని తాగడం మంచిదని భావిస్తుంటారు. కొందరు బ్రష్ చేయకుండానే నీటిని తాగుతుంటారు. ఆయుర్వేదం నుండి ఆరోగ్య నిపుణుల వరకు ప్రతి ఒక్కరూ మీరు ఉదయం నిద్రలేచిన వెంటనే నీటిని తాగాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల చాలా వ్యాధులు రావని భావిస్తున్నారు. ఈ వ్యాధులలో గ్యాస్, అసిడిటీ, చర్మ వ్యాధులు, మలబద్ధకం, నీరసం, బిపి, మధుమేహం కూడా ఉన్నాయి. పళ్ళు తోముకున్న తర్వాత ఎంత సేపటికి నీరు తాగాలి? ఉదయాన్నే పళ్లు తోముకోకుండా నీటిని తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. బ్రష్ చేయకుండా నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు: బరువు తగ్గడంలో మేలు చేస్తుంది- ఉదయం పూట బ్రష్ చేయకుండా వాటర్ తాగడం వల్ల బరువు తగ్గుతారు. ఇలా చేయడం వల్ల శరీరంలో జీవక్రియ రేటు పెరుగుతుంది. ఇది కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా బ్రష్ చేయకుండా నీటిని తాగడం ఒక వ్యక్తి ఆకలిని అదుపులో ఉంచుతుంది. దీని కారణంగా వ్యక్తి ఉదయం అదనపు కేలరీలు తీసుకోకుండా ఉంటారు. పళ్లు తోమకుండా ఉదయాన్నే నీళ్లు తాగితే ఊబకాయం సమస్య నుంచి తప్పించుకోవచ్చునని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మీరు బరువు తగ్గాలని కోరుకుంటే, ఉదయాన్నే పళ్ళు తోముకునే ముందు నీరు తాగే అలవాటు ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. హై బీపీ, హై షుగర్- హై బీపీ, బ్లడ్ షుగర్ సమస్య ఉదయాన్నే నీటిని తాగడం ద్వారా నియంత్రించవచ్చు. ఇందుకోసం ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగాలి. మెరుగైన జీర్ణక్రియ- ఉదయం నిద్రలేచిన వెంటనే పళ్ళు తోమకుండా నీరు త్రాగడం వల్ల మీ జీర్ణవ్యవస్థ బలపడుతుంది. ఈ అలవాటు ఎసిడిటీ, మలబద్ధకం, గ్యాస్‌ను తొలగించడం ద్వారా ఆరోగ్యకరమైన జీర్ణక్రియను నిర్వహించడానికి సహాయపడుతుంది. మెరుగైన రోగనిరోధక శక్తి – ఉదయం పళ్ళు తోముకునే ముందు నీరు తాగడం వల్ల వ్యక్తి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ ఇన్ఫెక్షన్ల కారణంగా జలుబు, దగ్గుతో బాధపడేవారు తప్పనిసరిగా ఉదయం పూట బ్రష్ చేయకుండానే నీటిని తీసుకోవాలి. నోటి దుర్వాసన పోతుంది – తరచుగా నోరు పొడిబారడం వల్ల ఒక వ్యక్తికి నోటి దుర్వాసన మొదలవుతుంది. అటువంటి పరిస్థితిలో ఉదయం నిద్రలేచిన తర్వాత నీరు తాగటం ద్వారా ఈ సమస్య నయమవుతుందంటున్నారు నిపుణులు. నోటిలో బ్యాక్టీరియాను తొలగించడానికి లాలాజలం కలిగి ఉండటం అవసరం. కానీ నిద్రిస్తున్నప్పుడు తక్కువ స్థాయి లాలాజలం కారణంగా నోటిలో బ్యాక్టీరియా పెరుగుతుంది. దీని వల్ల నోటి దుర్వాసన రావచ్చు. అటువంటి పరిస్థితిలో ఈ సమస్యను నివారించడానికి ఉదయం పళ్ళు తోముకునే ముందు నీరు తాగాలి. బ్రష్ చేసిన తర్వాత ఎంతసేపు నీరు తాగాలి? ఒక వ్యక్తి బ్రష్ చేసిన తర్వాత 15 నుండి 20 నిమిషాల వరకు ఏదైనా తినడం లేదా తాగడం మానుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# గర్భధారణ సమయంలో చేతులు, కాళ్ళు ఎందుకు ఉబ్బుతాయి?

గర్భధారణ సమయంలో స్త్రీల శరీరంలో అనేక హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. ఇది వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. చాలా మంది స్త్రీలు వాంతులు, తలనొప్పి, తల తిరగడం, ఊబకాయం, ముఖం మీద దద్దుర్లు, చేతులు, కాళ్ళలో వాపులను ఎదుర్కొనే సమయం ఇది. గర్భధారణ సమయంలో పాదాలలో వాపు అనేది ఒక సాధారణ సమస్య. దీనిని వైద్య భాషలో ఎడెమా అంటారు. అదే సమయంలో ఈ వాపు చేతులు, ముఖంపై కనిపించినట్లయితే, అది ప్రీఎక్లంప్సియాకు సంకేతం కావచ్చు. గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు పరిస్థితి అంటారు. గర్భధారణ సమయంలో మహిళల పాదాలలో ఈ వాపుకు కారణమేమిటి? కొన్ని ఇంటి నివారణలను ప్రయత్నించడం ద్వారా ఇంట్లోనే నయం చేయవచ్చనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. గర్భధారణ సమయంలో పాదాలలో వాపు చాలా సాధారణం. శిశువు అవసరాలను తీర్చడానికి శరీరం ఉత్పత్తి చేసే అదనపు రక్తం, ద్రవం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. దీని కారణంగా పాదాలలో మాత్రమే కాకుండా చేతులు, ముఖం, శరీరంలోని ఇతర భాగాలలో కూడా వాపు సంభవించవచ్చు. హార్మోన్లలో మార్పులు- గర్భధారణ సమయంలో ప్రొజెస్టెరాన్, ఈస్ట్రోజెన్, హెచ్‌సిజి, ప్రోలాక్టిన్ వంటి అనేక హార్మోన్ల స్థాయి మహిళల శరీరంలో గణనీయంగా పెరుగుతుంది. దీని కారణంగా ఎడెమా (వాపు) రావడం ప్రారంభమవుతుంది. బరువు పెరగడం- గర్భధారణ సమయంలో స్త్రీల బరువు చాలా పెరుగుతుంది. బరువు పెరగడం వల్ల పాదాలు కూడా వాపు ప్రారంభమవుతాయి.



హిమోగ్లోబిన్ లోపం- గర్భధారణ సమయంలో స్త్రీల శరీరంలో ప్రోటీన్, హిమోగ్లోబిన్ లేకపోవడం వల్ల కాళ్లలో వాపు సమస్య మొదలవుతుంది. అయితే, డెలివరీ తర్వాత పాదాలు సాధారణ స్థితికి వస్తాయి. ఎక్కువ సేపు ఒకే భంగిమలో కూర్చోవద్దు లేదా నిలబడవద్దు – గర్భధారణ సమయంలో ఎక్కువసేపు ఒకే భంగిమలో నిలబడటం లేదా కూర్చోవడం వల్ల కూడా కాళ్లలో వాపు వస్తుంది. అటువంటి పరిస్థితిలో ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవద్దు. స్థానం మార్చండి. కాళ్ళను చురుకుగా ఉంచుకోండి. మీరు ఎక్కువసేపు నిలబడి లేదా నడుస్తున్నట్లయితే విరామం తీసుకోండి. ఇలా చేయడం వల్ల వాపు తగ్గుతుంది.

# ఉంగరం ఎందుకు పెట్టుకుంటారు?

ఉంగరం వేలుకు గుండె నరాలకు చాలా దగ్గర సంబంధం ఉంటుందట. అందుకే ఉంగరం వేలుకు ఉంగరం పెట్టాలి అంటారు పెద్దలు. అదే విధంగా ఆయుర్వేదంలో కూడా వేళ్ల నరాలకు మన శరీరంలోని అవయవాలకు సంబంధం ఉందని చెబుతారు ఆయుర్వేద నిపుణులు. అదే ఉంగరంతో మన ఆరోగ్యం బాగుండేలా ఓ సరికొత్త ఉంగరాన్ని తయారు చేశారు. ఇంతకీ అదేంటంటే..టెక్నాలజీ మారుతున్న కొద్ది వింత వింత, కొత్త కొత్త పరికరాలు వస్తున్నాయి. అందులో భాగంగానే ఆరోగ్యానికి సంబంధించిన పరికరాలు కూడా చాలా వస్తున్నాయి. అయితే అదే తరహాలు ఇప్పుడు చైనా ఓ ఉంగరాన్ని కనిపెట్టింది. గుండెకు, చెవికి, కాలికి, చేతులకు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి అవయవానికి కావాల్సిన పరికరాలు చాలానే ఉన్నాయి. అదే విధంగా ఈ ఉంగరం ఆరోగ్యం కోసం వచ్చేసిందట. మరి దీని పని తీరును కూడా తెలుసుకుందాం. శరీరం పనితీరును, ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తుంటుంది స్మార్ట్ వాచ్. అదే విధంగా స్మార్ట్ రింగ్ లు కూడా వచ్చాయి. అలాంటి కోవకే చెందుతుంది ఈ స్టార్ రింగ్. చైనీస్ కంపెనీ అమాజ్ ఫిట్ ఇటీవల ఈ స్మార్ట్ రింగ్ ను హీలియో రింగ్ పేరుతో అందుబాటులోకి తీసుకొని వచ్చింది. వ్యాయామం చేస్తున్నప్పుడు, క్రీడాకారులకు ఈ ఉంగరం చాలా



ఉపయోగపడుతుంది. ఇందులోని సెన్సర్లు, ఎప్పటికప్పుడు శరీర పనితీరును గమనిస్తూ స్మార్ట్ వాచీ/ స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా మనకు తెలియజేస్తుందట. రక్తంలోని ఆక్సిజన్ స్థాయి, ఊపిరితిత్తుల పనితీరు, గుండె పనితీరు, ఒత్తిడి, నిద్ర తీరు వంటి అంశాలపై ఈ ఉంగరం చాలా సమాచారాన్ని తెలియజేస్తుంది. ఈ ఉంగరం కొనుగోలు చేస్తే అమాజ్ ఫిట్ మూడు నెలల జెప్ ఆరా హెల్త్ సర్వీస్ ను ఉచితంగా అందిస్తుందట. దీని ధర 71 డాలర్లు. అంటే 5,914 వేలు అన్నమాట. మరి మీకు నచ్చితే ఆర్డర్ పెట్టేసేయండి.

# పీరియడ్స్ సమయంలో నొప్పితో బాధపడుతున్నారా..?

సాధారణంగా స్త్రీలు పీరియడ్స్ సమయంలో అనేక సమస్యలను ఎదుర్కొంటుంటారన్న సంగతి తెలిసిందే. ఆ టైమ్ లో వచ్చే కడుపు నొప్పితో ఎక్కువ మంది బాధపడుతుంటారు. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో ఓ వైపు ఎండలు.. మరోవైపు నెలసరి సమస్యతో ఉక్కిరిబిక్కిరి అవుతుంటారు. అయితే పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పికి ఈ చిట్కాతో చెక్ పెట్టొచ్చట. ఇంతకీ ఆ చిట్కా ఏంటి? అనేది మనం తెలుసుకుందాం. పీరియడ్స్ టైమ్ వచ్చిందంటే చాలు చాలా మంది మహిళలు అనేక సమస్యలను ఫేస్ చేస్తుంటారు. వెన్ను నొప్పి, కాళ్ల నొప్పులు, తలనొప్పి, వికారం, పొట్టనొప్పి ఇలా అనేక రకాలుగా బాధపడుతుంటారు. ఈ సమయంలో బాడీలో శక్తి స్థాయి తగ్గడంతో పాటు నీరసం, అలసట ఎక్కువగా ఉంటుంది. మరి కొందరు మహిళలు పీరియడ్స్ సమయంలో మానసిక సమస్యలతోనూ బాధపడుతుంటారు. హార్మోన్ల కారణంగా మానసిక స్థితిపై ప్రభావం పడుతుంటుంది. ఒత్తిడి, ఆందోళన పెరగడంతో పాటు నిరాశలో మునిగిపోతుంటారు. రక్తస్రావం గురించి అనేక అనుమానాలు, భయాలను పెట్టుకుంటారు. దాంతోపాట నెలసరి సమయంలో హాజరు కావాల్సిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలను సైతం దూరంగా ఉంటారు. వాటితో పాటు నిద్రలేమి, అసాధారణ రక్తస్రావం ఇలాంటి సమస్యలు కూడా నెలసరి సమయంలో మహిళలను వేధిస్తుంటాయి. ఈ క్రమంలోనే గర్భాశయ కణజాలం శరీరంలోని ఇతర ప్రాంతాల్లో పెరగడం వల కడుపు నొప్పి



ఎక్కువగా ఉంటుంది. అయితే ఈ వంటింటి చిట్కాను ఉపయోగించి ఉపశమనం పొందవచ్చు. ముందుగా ఒక గ్లాసు వేడి నీటిని తీసుకోవాలి. అందులో ఒక స్పూన్ అల్లం మరియు అర స్పూన్ పసుపు వేసి పది నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత అర స్పూన్ నిమ్మరసం, తేనే వేసి ఆ మిశ్రమాన్ని బాగా కలపాలి. ఇప్పుడు కలిపిన ఈ ద్రావణాన్ని త్రాగాలి. ఈ విధంగా తాగడం వలన ఎలాంటి కడుపునొప్పి ఉండదని చెబుతున్నారు. అంతేకాదు రక్తస్రావం కూడా కంట్రోల్ అవుతుందంట. మరి ఇంకెందుకు ఆలస్యం.. మీరు కానీ, మీ మహిళా స్నేహితులు కానీ ఇటువంటి సమస్యతో బాధపడితే కనుక ఈ చిట్కాను ఉపయోగించమని చెప్పండి.

# వేసవి వేడి.. ఇలా చేస్తే చిన్నారులు సురక్షితం

ఎండా కాలం వచ్చేసింది. మొదటి నుంచి వేసవితాపం ఎక్కువగా ఉండగా.. ప్రస్తుతం మే నెల కావడంతో ఎండ ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. భారీ ఉష్ణోగ్రతలతో పాటు వడగాల్పులు కూడా అధికమయ్యాయి. రానున్న రోజుల్లో వడదెబ్బలు కూడా ఎక్కువ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. హై టెంపరేచర్స్ మరియు వడగాల్పులతో పెద్దలే ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇక చిన్నారుల పరిస్థితి అయితే చెప్పాల్సిన పని లేదు. అందుకే పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మధ్యాహ్న సమయాల్లో చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు తీసుకెళ్లకూడదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పిల్లలను బయటకు వెళ్లనివ్వకూడదని స్పష్టం చేస్తున్నారు. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే సాయంత్రం 6 గంటల తరువాత వెళ్లడం మంచిదని సూచిస్తున్నారు.. అలాగే ఎండాకాలంలో పసి పిల్లలు ఎక్కువగా డీహైడ్రేషన్ కు గురి అవుతుంటారు. కనుక వారికి తరచూ మంచినీటిని తాగిస్తుండాలని చెబుతున్నారు. కొబ్బరి బోండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రావణాలను అందిస్తుండాలి. దాంతో పాటుగా నీటి శాతం ఉండే పండ్లను తినిపిస్తుండాలని చెబుతున్నారు. అయితే ఆరు నెలలలోపు



చిన్నారులు హైడ్రేటెడ్ గా ఉండటానికి ప్రత్యేకంగా నీళ్లు తాగించాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. ఆరు నెలలలోపు చిన్నారులకు తల్లి పాలే సురక్షితమని వెల్లడించారు. ఈ క్రమంలోనే తల్లిపాలు అవసరమైనన్ని పసి వారికి పట్టిస్తే చాలు. వారు డీ హైడ్రేట్ కాకుండా ఉంటారని తెలిపారు. అయితే ఈ విషయంలో వైద్యుల సలహాలు, సూచనలను తీసుకోవాలి. అదేవిధంగా చిన్నారులు ఈ సమయంలో చెమటకాయలతో బాధ పడుతుంటారు. ఛాతీ, మెడ, వీపు భాగాలపై వచ్చే చెమటకాయల వలన పిల్లలు ఇబ్బంది పడుతుంటారు.

# గోధుమ చపాతీతో జీర్ణ సమస్యలా?

రోజువారీ భోజనంలో అన్నంతో పాటు రొట్టెలు తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. రొట్టె అంటే ప్రాథమికంగా గోధుమ పిండితో చేసిన రొట్టె అనే అందరూ అనుకుంటారు. కానీ చాలా మందికి గోధుమ రొట్టె తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. గొంతు-ఛాతీ చికాకు, గొంతు సమస్యలు కూడా కనిపిస్తుంటాయి. గోధుమలలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణం కావడం కష్టం. అదనంగా గోధుమలలో ఉండే గ్లూటెన్ చాలా మందికి సహించదు. ఇలాంటి రొట్టె తింటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. గోధుమలకు బదులుగా తృణధాన్యాలతో చేసిన రొట్టె తినవచ్చు. వోట్స్, మిల్లెట్, బార్లీ పిండితో తయారు చేసిన రొట్టెలు తినవచ్చు. ఈ రొట్టెలు తినడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. పోషకాల లోపం తలెత్తదు. గోధుమ పిండికి ప్రత్యామ్నాయంగా శెనగపిండి కూడా వినియోగించవచ్చు. బరువు నియంత్రణతో పాటు, మొత్తం ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. అలాగే గోధుమ పిండికి బదులుగా జొన్నలతో చేసిన పిండితో రొట్టెలు తయారు చేసుకోవచ్చు. సులభంగా జీర్ణమయ్యే ఈ ఆహారంలో ప్రొటీన్లు, ఐరన్, యాంటీ



ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మిల్లెట్‌తో చేసిన పిండి రొట్టె కూడా ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఐరన్, మెగ్నీషియం, వివిధ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

# పేద విద్యార్థి ప్రాణాలు కాపాడిన సీఎం చంద్రబాబు -మంత్రి స్వామి

### - విశాఖలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి, తల్లిదండ్రులు



విశాఖపట్నం: గత ఏడాది నవంబర్‌లో జీబీ సిండ్రోమ్ వ్యాధికి గురైన శ్రీకాకుళం జిల్లా కొల్లివలస అంబేద్కర్ గురుకులం విద్యార్థి బోనెల చరణ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించి ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, విభిన్న ప్రతిభావంతుల శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామికి విద్యార్థి, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి స్వామి ప్రత్యేక చొరవతో విశాఖ మెడికవర్ ఆస్పత్రిలో విద్యార్థికి అత్యుత్తమ వైద్యం అందించగా, ఇటీవల వ్యాధి నుంచి పూర్తిగా కోలుకుని చరణ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఈ సందర్భంగా శుక్రవారం విశాఖలో మంత్రి స్వామిని కలిసి విద్యార్థి చరణ్‌తో పాటు అతని తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారనే దానికి ఈ సంఘటన స్పష్టమైన నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చొరవతో రాష్ట్రంలో ఇలాంటి పిల్లలను 37 మందిని కాపాడుకోగలిగామని గుర్తు చేశారు. బోనెల చరణ్ కు వైద్య సేవలందించిన డా. పవన్, డా. రామకృష్ణ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీలను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

# సౌర విద్యుత్ పై అవగాహన తప్పనిసరి



పెదగంట్యాడ: సౌర పలకల ద్వారా సొంతంగా విద్యుత్తును తయారు చేసుకోవడం వల్ల నెలవారీ కరెంటు బిల్లులు గణనీయంగా తగ్గుతాయని ఏపీఈపిడీసీఎల్ ఈఈ బికే నాయుడు అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 65 వ వార్డు,వికాస్ నగర్ ఇండోర్ స్టేడియం ఆవరణలో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ సౌర విద్యుత్ అన్నది కాలుష్య రహిత శక్తి వనరు అని పేర్కొన్నారు. దీనివల్ల గ్రీన్ హౌస్ వాయువుల విడుదల ఉండదని,తద్వారా గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించవచ్చు అని చెప్పారు. తక్కువ నిర్వహణ ఖర్చుతో ఎక్కువ ఉపయోగం ఉంటుంది అని తెలిపారు. ప్రభుత్వం కల్పించే రాయితీని పొందుతూనే ఇంటికి కావాల్సిన విద్యుత్ ను ఉపయోగించుకోవచ్చని, కరెంటు బిల్లుల భారం తగ్గుతుంది అన్నారు. ప్రతి ఇంటిపై సోలార్ పలకలు అమర్చుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించినట్లు అవుతుంది అన్నారు. దీనిపై పూర్తి వివరాల కోసం వెబ్ సైట్ లో గాని దగ్గర్లోని విద్యుత్ శాఖ కార్యాలయాలను గాని సంప్రదినీచవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ మాధవి, గాజువాక, పెదగంట్యాడ ఏఈ లు ఆర్ వి రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, వార్డు తెదేపా అధ్యక్షుడు రట్టి వాసు, ఇంచార్జి బైపిల్లి గాంధీ, సీఓ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

### -డీటీవో గోపిశెట్టి మనోహర్ - అందుబాటులో హెల్ప్‌లైన్ నంబర్ 92816 07001



అనకాపల్లి: సంక్రాంతి పండుగ సమయంలో ప్రయాణికుల నుంచి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల నిర్వాహకుల అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ మేరకు జిల్లా మీదుగా నడిచే అన్ని ట్రావెల్స్ యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని జిల్లా రవాణా అధికారి గోపిశెట్టి మనోహర్ హెచ్చరించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఆర్టీసీ బస్సు చార్జీలకంటే గరిష్ఠంగా 50 శాతం మాత్రమే అధికంగా తీసుకోవాలని స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. ఒకవేళ ఏ ట్రావెల్స్ యాజమాన్యం అయినా ఇంతకంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే రవాణా శాఖ హెల్ప్‌లైన్ నంబర్ 92816 07001కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రయాణికులకు సూచించారు. ఆర్‌టీజీఎస్ ద్వారా అభిబస్, రెడ్‌బస్ వంటి యాప్‌ల ద్వారా టికెట్ల ధరను నిరంతరం పర్యవేక్షిస్తుంటామని, అధిక ధరలు వసూలు చేసే బస్సు యజమానులపై కేసులు పెడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి 18వ తేదీ వరకు ప్రైవేటు బస్సుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని డీటీవో మనోహర్ తెలిపారు.

# మునగపాక ఎంపీపీపై అవిశ్వాసం

### ఇద్దరు వైస్ ఎంపీపీలపైనా.. - ఎంపీడీవో, ఆర్డీవోలకు నోటీసులు అందజేసిన ఎంపీటీసీ సభ్యులు



మునగపాక: స్థానిక ఎంపీపీ, ఇద్దరు వైస్ ఎంపీపీలపై అవిశ్వాసం ప్రకటిస్తూ పది మంది ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీవోకు, అనకాపల్లి ఆర్డీఓకు వినతిపత్రం అందించారు. మండలంలో మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలు వుండగా, గత ఎన్నికల్లో అన్నిచోట్లా వైసీపీ గెలుపొందింది. ఈ పార్టీకి చెందిన మునగపాక ఎంపీటీసీ-1 సభ్యురాలు మళ్ల జయలక్ష్మిని ఎంపీపీగా, చెర్లోపాలెం, నాగులాపల్లి-1 ఎంపీటీసీ సభ్యులు బోజా లక్ష్మి, చిందాడ దేవిలను వైస్ఎంపీపీలుగా ఎన్నుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎంపీపీ, వైస్ఎంపీపీలు ఎమ్మెల్యే విజయకుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఎంపీపీ జయలక్ష్మి కొంతకాలం తరువాత తిరిగి వైసీపీ గూటికి చేరారు. కానీ మిగిలిన ఎంపీటీసీ సభ్యులు గుర్రుగా వున్నారు. ఎంపీపీ పదవికి రాజీనామా చేయాలని, అవిశ్వాస తీర్మానం ద్వారా తామే దించేస్తామని అల్టిమేటం ఇచ్చారు. మెలిపాక ఎంపీటీసీ సభ్యుని మృతితో ఆ స్థానం ఖాళీగా వుంది. ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వాలంటే మొత్తం సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది సంతకాలు చేయాలి. ప్రస్తుతం 15 మంది సభ్యులు వున్నారు. అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వడానికి 10 మంది సభ్యులు వుండాలి. ఎంపీపీ, వైఎస్ఎంపీపీలకు వ్యతిరేకంగా పది మంది సభ్యులు వుండడంతో శుక్రవారం ఎంపీడీవో ఎం.ఉషారాణిని కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారు. అనంతరం అనకాపల్లి వెళ్లి ఆర్డీవోకు కూడా నోటీసు ఇచ్చారు. ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి రమణ, మద్దాల వీరునాయుడు, మొల్లేటి కృష్ణవేణి, శరగడం అప్పలనర్సమ్మ, ఇళ్ల శిరీష, బొడ్డేడ హైమ, తదితరులు నోటీసుపై సంతకాలు చేశారు.

# పౌర సేవల్లో అవినీతికి పాల్పడితే వేటు

### –అధికారులకు ఇన్‌చార్జి జేసీ శ్రీపూజ హెచ్చరిక



పాడేరు: పౌర సేవలు అందించే క్రమంలో అవినీతికి పాల్పడితే అందుకు బాధ్యులైన వారిపై వేటు తప్పదని అధికారులకు ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ హెచ్చరించారు. ఐటీడీఏ కార్యాలయంలో పీజీఆర్ఎస్ ప్రారంభానికి ముందు ఆమె అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్షలు నిర్వహించిన సందర్భాల్లోను.. సచివాలయాలను తనిఖీలు చేసిన క్రమంలో పౌర సేవల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అధికారుల వద్దకు వచ్చే అర్జీదారులపై దురుసు ప్రవర్తన, వారి సమస్యను పరిష్కరించకపోవడమే కాకుండా వారికి సేవలందించేందుకు డబ్బులు డిమాండ్ చేస్తే అది అవినీతి నిరోధక చట్టం పరిధిలోకి వస్తుందన్నారు. ఒకసారి ఆ చట్టంలో కేసు నమోదైతే.. తాను తప్పు చేయలేదని నిరూపించుకోవడం అత్యంత కష్టతరమన్నారు. పౌర సేవలకు సంబంధించి దాఖలు చేసిన నోటీసుల కాపీలను భద్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వానికి, అధికారులకు రక్షణగా ఉండేందుకు ప్రతి అంశాన్ని విధిగా రికార్డు చేయాలన్నారు. పనుల కోసం అధికారులు డబ్బులు అడుగుతున్నారని లబ్ధిదారులు ఆరోపణలు చేస్తే, బాధితులతో మాట్లాడి వాస్తవాలను తెలుసుకుంటామని, బాధ్యులపై చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వం సైతం వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై ఏవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలను సేకరిస్తున్నాదని, ఈక్రమంలో తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని శ్రీపూజ సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారంలో ఎటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయనే విషయాలను తెలుసుకునేందుకు జిల్లా స్థాయి అధికారులు రోజుకు కనీసం ఒక గంట సమయం అందుకు కేటాయించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది ఇచ్చే నివేదికలు, వివరాలను గుడ్డిగా నమ్మవద్దని, వాస్తవ పరిస్థితులపై దృష్టి సారించాలన్నారు. పనితీరు లోపాలు, నిర్లక్ష్యం ఉంటే నిబంధనల మేరకు బాధ్యులపై జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి జేసీ, ఐటీడీఏ పీవో శ్రీపూజ పేర్కొన్నారు.

పీజీఆర్ఎస్‌లో 81 వినతులు స్వీకరణ... స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ(మీకోసం)లో గిరిజనుల నుంచి అధికారులు 81 వినతులను స్వీకరించారు. ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ, జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేడ్కర్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్.లోకేశ్వరరావులతో కలిసి పీజీఆర్ఎస్‌ను నిర్వహించారు. మీకోసంలో అర్జీదారులు తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోకుంటే 1100 నంబర్‌కు ఫోన్ చేసి సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో శ్రీపూజ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వి.మురళీ, సమగ్ర శిక్ష ఏపీసీ స్వామినాయుడు, డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణమూర్తినాయిక్, డీఈవో కె.రామకృష్ణారావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్.నందు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ పరిమిళ, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈఈ టి.కొండయ్యపడాల్ , గనుల శాఖ ఏడీ ఆనంద్, జాతీయ రహదారుల డిప్యూటీ తహశీల్దార్ వి.ధర్మరాజు, అధికారులు పాల్గొన్నారు.

# కొడవటిపూడిలో డిఫెన్స్ కార్యాలయం

### -వెయ్యి ఎకరాలు అవసరమని డీఆర్‌డీఏ అధికారులు వెల్లడి - డి.పట్టా భూములతోపాటు జిరాయితీ భూములు సేకరించాలని నిర్ణయం



కోటవురట్ల: మండలంలోని కొడవటిపూడి ప్రాంతంలో రక్షణ శాఖ కార్యాలయం ఏర్పాటుకు డీఆర్‌డీవో అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందుకోసం సుమారు 1,000 ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. వీటిలో అసైన్డ్ భూములు ఎంత వున్నాయి? జిరాయితీ భూములు ఎంతమేర కొనుగోలు చేయాలన్న దానిపై శుక్రవారం డీఆర్‌డీఏ అధికారులు, తహశీల్దారు శ్రీనివాసరావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుమారు 100 ఎకరాలు మాత్రమే ప్రభుత్వ, డి.పట్టా భూములు వున్నాయని, మిగతా భూములను రైతుల నుంచి సేకరించాలని నిర్ణయించారు. కాగా కొడవటిపూడి ప్రాంతంలో రక్షణ శాఖ కార్యాలయం ఏర్పాటు కానున్నందున లింగాపురం జంక్షన్ నుంచి కొడవటిపూడి వరకు 12 కిలోమీటర్ల మేర 40 అడుగుల వెడ్పున రోడ్డు నిర్మించాలని, ఇందుకు అవసరమైన భూమిని కూడా సేకరించాలని డీఆర్‌డీఓ అధికారులు కోరారు. అయితే లింగాపురం, తిమ్మాపురం, కె.వెంకటాపురం గ్రామాల వద్ద బైపాస్ రోడ్లు నిర్మించాల్సి వుంటుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# 'రేస్' ద్వారా విశ్వసనీయ సమాచారం

### -ఫేజ్-2 ప్రారంభోత్సవంలో డిజిపి




అమరావతి: అడవులు, కొండ ప్రాంతాలు, ప్రకృతి విపత్తులు, మారుమూల ప్రాంతాల్లో వాణిజ్య మొబైల్ నెట్‌వర్కులు తరచూ విఫలమవుతున్నాయని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖకు నిరంతర, విశ్వసనీయ సమాచార వ్యవస్థను అందించడమే రిమోట్ ఏరియా కమ్యూనికేషన్ ఎన్ హ్యాన్స్‌మెంట్ (రేస్) లక్ష్యమన్నారు. ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలను రాష్ట్రంలోని 8 జిల్లాల్లో ఏర్పాటుచేసే కార్యక్రమాన్ని డిజిపి శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేస్ వాహనం ఒక స్వతంత్ర చలనం కలిగిన మొబైల్ కమ్యూనికేషన్ కేంద్రంగా పనిచేస్తూ.. ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా కమ్యూనికేషన్ వ్యవస్థ అందుబాటులో ఉండేలా రూపొందించారన్నారు. ఫేజ్-1 2018-19లో ఎమ్ఒపిఎఫ్ బడ్జెట్ కింద రూ.2.13 కోట్ల వ్యయంతో 9 జిల్లాలకు ఫోర్ వీలర్స్, 20 ద్విచక్ర వాహనాలను సమకూర్చుకున్నట్లు తెలిపారు. రేస్ ఫేజ్-2 కింద 2025-26కు ఎమ్ఒపిఎఫ్ బడ్జెట్ కింద రూ.2 కోట్ల వ్యయంతో 8 జిల్లాలకు ఫోర్ వీలర్స్, 8 ద్విచక్ర వాహనాలు, 16 రేస్ వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ వ్యవస్థ విపత్తులు, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన ఉంటుందన్నారు. పోలీస్, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మధ్య మెరుగైన సమన్వయంతోపాటు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ ఫీల్డ్ యూనిట్లకు సంపూర్ణ కమ్యూనికేషన్ మద్దతు ఉంటుందన్నారు. గతంలో కచ్చులూరు, పోలవరం జిల్లాల్లో జరిగిన బోటు ప్రమాదం వంటి సంఘటనల్లో, కమ్యూనికేషన్ సౌకర్యాలు లేని సందర్భాల్లో ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో రేస్ వాహనాలు ప్రత్యేక కమ్యూనికేషన్ సాధనాలుగా పనిచేసి, రక్షణ సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించాయని డిజిపి వెల్లడించారు. ప్రస్తుతం 8 జిల్లాలకు రేస్ వాహనాల ప్రారంభంతో రాష్ట్రం పరిధి పూర్తయ్యేవరకు కమ్యూనికేషన్, విపత్తు సిద్ధత, శాంతి భద్రతల నిర్వహణ మరింత బలోపేతం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజిపి (శాంతి భద్రతలు) ఎన్ మధుసూదన్‌రెడ్డి, ఐజిపి టెక్నికల్ సర్వీసెస్ సిహెచ్ శ్రీకాంత్, డిఐజి (కమ్యూనికేషన్స్) ఎన్ఎస్‌జె లక్ష్మి పాల్గన్నారు.

# పశుసంవర్ధక శాఖ స్థలంలో హెచ్చరిక బోర్డులు




విశాఖపట్నం: పెదగదిలి,అపోలో ఆసుపత్రి పక్కన ఉన్న పశు సంవర్ధక శాఖకు చెందిన స్థలంలో సంబంధిత అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసారు. రెండు రోజుల క్రితం కొంత మంది స్థానిక యువకులు రెండు ఎకరాల స్థలంలో కంచెను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించి స్థలాన్ని జెసిబిలతో చదును చేయించారు. విషయం తెలిసిన పశుసంవర్ధక శాఖకు చెందిన అధికారులు అక్కడకు వెళ్ళి వారిని అడ్డుకున్నారు. దీనితో అధికారులు, చదును చేయిస్తున్న వారి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. తాము ఆటలు ఆడుకునేందుకే స్థలాన్ని చదును చేయిస్తున్నట్టు వాదించినా, వివాదం పెద్దది కావడంతో పశు సంవర్ధక శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో శుక్రవారం పోలీసుల సహాయంతో పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ నీలయ్య, డాక్టర్ భాస్కరరావు స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసారు. వెటర్నరీ అధికారుల ఉదాసీనతతోనే అన్యాక్రాంతం పశు సంవర్ధక శాఖ అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీనత కారణంగానే ఆ శాఖకు చెందిన స్థలాలు ఇప్పటికే ఆలయాలు, కల్యాణమండపాలు, వ్యాపార కార్యకలాపాలకు పేరిట కోట్లు విలువచేసే భూములు ఆక్రమణలకు గురయ్యాయి. చుట్టూ రక్షణ గోడలు ఏర్పాటులో నిర్లక్ష్యంతో నిర్మించక పోవడంతో వందల కోట్లు విలువ చేసే వెటర్నరీ భూములు అన్యాక్రాంతం అవతున్నాయని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి, భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు.

# కురసాల కన్నబాబును కలిసిన వైకాపా నాయకులు



పరవాడ, చైతన్యవారధి: కాకినాడ జిల్లా లో ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబును పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, పెందుర్తి ముఖ్య వైసీపీ నాయకులు, వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి , మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కన్నబాబుకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెందుర్తి నియోజకవర్గంలో పలు విభాగాలలో కొత్తగా నియమించిన నాయకులను, కార్యకర్తలు ను ఆయనకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, నియామక కమిటీ లు గురించి వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో పరవాడ జడ్పిటిసి పైల సన్యాసిరాజు, రాష్ట్ర కార్యదర్శి గండి రవి, వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, పరవాడ మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కోనరామారావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, పెదమూషిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, రాష్ట్ర సోషల్ మీడియా అధికార ప్రతినిధి కర్రి నరసింగరావు, జీవీఎంసీ 85వ వార్డు వైసీపీ ఉపాధ్యక్షుడు గంజి సురేష్, వై.సి.పి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తాండ్రఅభివృద్ధి, విస్తరణకు ప్రణాళిక



విజయనగరం: ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా జిల్లానుంచి మామిడి తాండ్రను ఎంపిక చేసినట్లు కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ప్రకటించారు. విస్తరణ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎల్.కోట మండలం భీమాలి వద్ద తయారయ్యే మామిడితాండ్ర ఇప్పటికే ఎంతో ప్రసిద్ధి పొందిందన్నారు. ఇక్కడ ఏటా సుమారు 500 మెట్రిక్ టన్నులు వరకు మామిడితాండ్ర తయారవుతోందన్నారు. ఈ ప్రాంతం నుంచి ఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రదేశాలకు వెళ్లేవారు అక్కడ తమ బంధువులకు, ప్రముఖులకు భీమాలి మామిడి తాండ్రను బహుకరించడం అలవాటుగా మారిందన్నారు. అటువంటి మామిడి తాండ్రను విశ్వవ్యాపితం చేయాలని, రైతులు, తయారీదారులు, మహిళా సంఘాలకు చేయూత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. దీనిలో భాగంగా మామిడి తాండ్ర తయారీ, ప్యాకేజింగ్, మార్కెటింగ్‌కు ఆధునికతను జోడించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. తాండ్ర తయారీ, నిల్వ, బ్రాడింగ్, మార్కెటింగ్, వసతులపై అధికారులతో చర్చించారు. తయారీకి సోలార్ డ్రైయర్స్ లాంటి పరికరాలు, నిల్వ చేయడానికి కోల్డ్ స్టోర్ రూమ్‌లు, ప్రత్యేక బ్రాండింగ్, సాధారణ మార్కెట్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా మార్కెటింగ్‌కు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో కొత్తగా ఒక స్పెషల్ పర్పస్ వెహికల్‌ను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధుమాధవన్, డిఆర్‌డిఎ పీడీ శ్రీనివాసపాణి, ఉద్యానశాఖ డిడి చిట్టిబాబు, మెప్మా పీడీ చిట్టిరాజు, చేనేత జౌళి శాఖ ఎడి మురళీకృష్ణ, విద్యుత్తుశాఖ ఎస్ఇ ఎం.లక్ష్మణరావు, పరిశ్రమలశాఖ జిఎం ఎంవి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలో లోపాలు కనిపిస్తే చర్యలు



పార్వతీపురం: రేషన్ పంపిణీలో గానీ, పాఠశాలలు, అంగన్వాడీల్లో ఆహార నాణ్యతలో లోపాలు కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు హెచ్చరించారు. జాతీయ ఆహార భద్రత చట్టం ప్రకారం ప్రజలకు అందాల్సిన రేషన్, పౌష్టికాహారం విషయంలో ఎటువంటి తప్పులు జరిగినా ఉపేక్షించబోమని తేల్చిచెప్పారు. ఆయన పట్టణంలోని బెలగాం వద్ద గల రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్లు, ఇ-పాస్ యంత్రాలను పరిశీలించారు. లబ్ధిదారులకు సరైన తూకంతో సరుకులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. పార్వతీపురంలోని సివిల్ సప్లైస్ మండల్ లెవల్ స్టాక్ పాయింట్‌ను సందర్శించి, బియ్యం నాణ్యతను, నిల్వ సామర్థ్యాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఎం.ఆర్.నగరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలును పర్యవేక్షించి భోజనాన్ని రుచి చూసి, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎం.ఆర్.నగరం (అంగన్వాడీ 2 కేంద్రం), చిన్నబొండపల్లిలోని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఇచ్చే పౌష్టికాహారం, పాలు, గుడ్ల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.. చిన్నబొండపల్లి వద్ద తనిఖీల సమయంలో రికార్డుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. రేషన్ పంపిణీలో గానీ, పాఠశాలలు, అంగన్వాడీల్లో ఆహార నాణ్యతలో గానీ లోపాలు కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పెదబొండపల్లి సెక్టర్లో గల ఎంఆర్‌నగర్ అంగన్వాడి కేంద్రంను సందర్శనలో 8,9 తేదీల్లో 2రోజులు ప్రీ స్కూల్ హాజరు పట్టికలో హాజరు నమోదు చేయకపోవడం, 9న వంట కోసం ఖర్చు చేసిన సరుకులు ఎఫ్సీఆర్ లో నమోదు చేయక పోవడం, ప్రీ స్కూల్ పిల్లలు నలుగురికి గాను ఇద్దరు పిల్లలు హాజరు కాకపోవడం పట్ల ఆరా తీశారు. ఇటువంటివి పునరావృతం కారాదని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా బిసి సంక్షమాధికారి ఇ.అప్పన్న, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఎసిబి వలలో కోనరాజుపల్లె విఆర్ఒ

## లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం



ఒంటిమిట్ట: మండల పరిధిలోని కొనరాజుపల్లి విఆర్ఒ శ్రీనివాసులు రైతులు రాజారెడ్డి, రమణారెడ్డి నుంచి లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టు బడ్డారు. గత ఏడాది డిసెంబర్ 19న రాజారెడ్డి1-79 ఎకరాలు, రమణారెడ్డి 3-51 ఎకరాలు వాల్టా చట్టం కింద పొలంలోని బోర్వెల్‌కు కరెంట్ కనెక్షన్ కోసం వాల్టా చట్టం కింద ఎన్ఓసి కోసం తహశీల్దార్ దామోదర్‌రెడ్డికి అర్జీ పెట్టుకున్నారు. తహశీల్దార్ కొనరాజుపల్లి గ్రామ విఆర్ఒ బదిలీ చేసి రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో విఆర్ఒ శ్రీనివాసులు వారి దగ్గర నుంచి రూ. 20 వేలు లంచం అడగగా, అందుకు రైతులు అంత డబ్బులు ఇవ్వలేమని చెప్పడంతో విఆర్ఒ అందుకు అంగీకరించకపోగా వారికి సర్టిఫికెట్ ఇవ్వకుండా తిప్పుకుంటూ ఉన్నారు. దీంతో రైతులు ఎసిబి డిఎస్‌పి సీతారామారావుకు ఫిర్యాదు చేశారు. ఆయన సలహా మేరకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు తహశీల్దార్ కార్యా లయ వెనువైపున విఆర్ఒకు రాజారెడ్డి అనే రైతు రూ. 15 వేలు ఇచ్చారు. అప్పుడే రంగ ప్రవేశం చేసిన ఎసిబి అధికారులు అతన్ని రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి సీతారామారావు మాట్లాడుతూ లంచం తీసుకున్న విఆర్ఒ శ్రీనివాసులను కర్నూలు ఎసిబి కోర్టులో హాజరు పరుస్తామని, అనంతరం రిమాండ్‌కు పంపుతామని చెప్పారు. ఎవరైనా అధికా రులు లంచం అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, ఎసిబిసి సిబ్బంది పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్




విశాఖపట్నం: టెన్త్ విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదివి మంచి మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, తద్వారా పాఠశాలకు,మండలానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రేమ్ కుమార్ ఆకాంక్షించారు. చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు దివీస్ ఫార్మా సామాజిక బాధ్యతతో సమకూర్చిన డిసిఇబి ప్రచురించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ, స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని, విద్యార్థులు బాగా చదవి భవిష్యత్‌కు మంచి పునాది వేసుకోవాలని కోరారు. దివీస్ ప్రతినిధి టి.సురేష్ మాట్లాడుతూ, దివీస్ లేబోరేటరీస్ సామాజిక బాధ్యతగా 30 ప్రభుత్వ పాఠశాలల్లోని 2600 టెన్త్ విద్యార్థులకు రూ.8.50లక్షలతో ఈ స్టడీ మెటీరియల్‌ను సమకూర్చిందన్నారు అందులో భాగంగా చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో 147 మంది విద్యార్థులకు డిఇఒ అందజేశారన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుదే అచ్యుతరావు, కమిటీ సభ్యులు అప్పలరాజు, స్వప్న, హెచ్ఎం ములుగు వెంకటరావు, డిసిఇబి ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఊహించని సర్‌ప్రైజ్‌లు ఉంటాయి!



'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రం వినోదం, భావోద్వేగాల కలబోతగా ఈ సంక్రాంతికి పర్‌ఫెక్ట్ ఫ్యామిలీ డ్రామాగా మెప్పిస్తుందని చెప్పారు చిత్ర కథనాయికలు అషికా రంగనాథ్. డింపుల్ హయాతి. వీరిద్దరూ రవితేజ సరసన నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రం ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకురానుంది. కిషోర్ తిరుమల దర్శకుడు. ఈ సందర్భంగా శుక్రవారం కథనాయికలు అషికా రంగనాథ్, డింపుల్ హయాతి విలేకరులతో ముచ్చటించారు. ఈ సినిమాలో తన పాత్రపేరు మానసశెట్టి అని, ఆధునిక భావాలు కలిగిన అమ్మాయిగా కనిపిస్తానని, ప్రతి ఒక్కరూ రిలేట్ చేసుకునేలా తన క్యారెక్టర్ ఉంటుందని అషికా రంగనాథ్ తెలిపింది. స్త్రీ పురుష సంబంధాల్లోని సంఘర్షణ, భావోద్వేగాలను ఈ చిత్రంలో అద్భుతంగా ఆవిష్కరించారని ఆమె చెప్పింది. కెరీర్ ఆరంభంలోనే అగ్రహీరోలతో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అషికా రంగనాథ్ ఆనందం వ్యక్తం చేసింది. డింపుల్ హయాతి మాట్లాడుతూ..ఈ సినిమాలో రవితేజ భార్య బాలామణి పాత్రలో కనిపిస్తానని, ఈ కథలో ఊహించని సర్‌ప్రైజ్‌లు ఉంటాయని చెప్పింది. సెన్సిబుల్ కామెడీతో పాటు హార్ట్ టచింగ్ మూమెంట్స్‌తో సినిమా ప్రతీ ఒక్కరిని మెప్పిస్తుందని డింపుల్ హయాతి తెలిపింది.

# గంగా ఘాట్‌లపై పోరాటాలు



ఓ వైపు సినిమాను షూట్ చేస్తూ.. మరోవైపు పబ్లిసిటీని కూడా కానిచ్చేస్తుంటారు మన మేకర్స్ అంతా. కానీ ఈ విషయంలో రాజమౌళి రూటే సపరేటు. ఒక్క ప్రమోషనల్ ఈవెంట్‌తో సినిమాకు ఎక్కడలేని హైప్‌ని తీసుకొచ్చేసి, ఇక ఏమాత్రం హడావిడి చేయకుండా సైలెంట్‌గా షూటింగ్ కానిచ్చేస్తున్నారు రాజమౌళి. ప్రస్తుతం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో 'రాజమౌళి వారణాసి' షూటింగ్ చడీచప్పుడూ లేకుండా జరిగిపోతున్నది. దీనికోసం 50కోట్ల భారీ వ్యయంతో వారణాసి సెట్‌ని నిర్మించారు. గంగా ఘాట్‌లు, ఆలయాలు, నదీ తీరాలు, పురాతన నగర శిల్పకళ.. ఇవన్నీ అచ్చుగుద్దినట్టు, నిజంగా కాశీనే తలపించేలా ఈ సెట్‌ని నిర్మించారు. భారతీయ సినీ చరిత్రలో నిర్మించిన అత్యంత ఖరీదైన సెట్‌లలో ఇది ఒకటిగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సెట్‌లో వారణాసి నేపథ్యంలో సాగే హై ఓల్టేజ్ యాక్షన్ సీన్స్ తీస్తున్నారట రాజమౌళి. ఇందులో 'రుద్ర'గా మహేశ్‌బాబు నటిస్తున్న విషయం తెలిసిందే. ఆయనతోపాటు ప్రకాశ్‌రాజ్ కూడా షూటింగ్‌లో పాల్గొంటున్నారట. రాజమౌళి మార్క్ యాక్షన్ డిజైన్‌తో విజువల్ గ్రాండియర్‌గా ఈ సీన్స్ ఉంటాయని చెబుతున్నారు. ప్రియాంకచోప్రా కథనాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్న విషయం విదితమే. కేఎల్ నారాయణ, కార్తికేయ నిర్మిస్తున్న ఈ భారీ పానిండియా సినిమాకు ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# మగాళ్లని కుక్కలతో పోల్చిన నటి సోషల్ మీడియా పోస్ట్‌పై తీవ్ర విమర్శలు



ఇటీవల కాలంలో సినీ సెలబ్రిటీలు చేసే వ్యాఖ్యలు తరచూ వివాదాలకు దారి తీస్తున్నాయి. సినిమాల కంటే సోషల్ మీడియా పోస్టులు, అభిప్రాయాల వల్లే కొంతమంది సెలబ్రిటీలు ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. ముఖ్యంగా సున్నితమైన సామాజిక అంశాలపై చేసిన వ్యాఖ్యలకు నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తూ ట్రోల్స్‌తో విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా ఓ హీరోయిన్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. కన్నడ చిత్ర పరిశ్రమలో హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న రమ్య తాజాగా చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ తీవ్ర చర్చకు దారి తీసింది. కన్నడతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ నటించిన రమ్య, కళ్యాణ్ రామ్ నటించిన 'అభిమన్యు', సూర్య నటించిన 'సూర్య సన్ ఆఫ్ కృష్ణన్ వంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. సినిమాల తర్వాత రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆమె, సామాజిక అంశాలపై తరచూ తన అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ ఉంటారు. ఇటీవల వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై స్పందిస్తూ రమ్య చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. వీధి కుక్కల ప్రవర్తన ముందుగా అంచనా వేయలేమన్న అంశంపై కోర్టు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఆమె పురుషుల ప్రవర్తనని పోల్చిన తీరు నెటిజన్ల ఆగ్రహానికి కారణమైంది. ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనలు వెల్లువెత్తాయి. చాలా మంది నెటిజన్లు ఈ పోలిక సరికాదని, మొత్తం ఒక వర్గాన్ని ఇలా అనఅబశ్రీశ్రీడం తగదని విమర్శిస్తున్నారు. మరోవైపు కొందరు ఆమె అభిప్రాయం వెనుక ఉన్న భావనను అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానిస్తున్నా, ఎక్కువగా నెగటివ్ రియాక్షన్‌నే కనిపిస్తోంది. ఇది కొత్తేమీ కాదని, గతంలోనూ రమ్య చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇలాగే వివాదాలకు దారి తీసిన సందర్భాలు ఉన్నాయని నెటిజన్లు గుర్తు చేస్తున్నారు. మొత్తానికి సెలబ్రిటీలు చేసే వ్యాఖ్యలు ఎంత ప్రభావం చూపుతాయో మరోసారి ఈ ఘటన చర్చకు తెచ్చింది. ముఖ్యంగా సోషల్ మీడియా యుగంలో ప్రతి మాటకు విస్తృత స్థాయిలో స్పందన వస్తున్న నేపథ్యంలో, ప్రజాప్రతినిధులు, సినీ ప్రముఖులు తమ అభిప్రాయాలను మరింత జాగ్రత్తగా వ్యక్తపరచాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ థ్రిల్లర్‌తో సమంత



పెళ్లి తర్వాత కొంత విరామం తీసుకున్న స్టార్ హీరోయిన్ సమంత, ఇప్పుడు మరోసారి టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ మూవీలో నటిస్తూ సుదీర్ఘ విరామం అనంతరం ఆమె బిగ్ స్క్రీన్‌పై రీఎంట్రీ ఇవ్వనుంది. సమంత నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం'. ఈ సినిమా టీజర్ ట్రైలర్‌ని చిత్ర యూనిట్ విడుదల చేయగా, అది అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. సమంత పూర్తిగా మాస్ అవతార్‌లో కనిపించారు. ఓ బస్సులో చీరకట్టుతో, రగ్డ్ అండ్ సీరియస్ లుక్స్‌తో ఫైట్ చేస్తుండడం అందరిని ఆశ్చర్యపరిచింది. గతంలో ఎప్పుడు లేని విధంగా సమంత ఈ చిత్రంలో సందడి చేయనున్నట్టు తెలుస్తుంది. సామ్ డైలాగ్స్, యాక్షన్ సన్నివేశాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ మూవీపై అంచనాలు పెంచేసింది. సాధారణంగా ఆమె నుంచి కనిపించే గ్లామర్‌కు భిన్నంగా, పవర్‌ఫుల్ యాక్షన్ క్యారెక్టర్‌లో సమంత కనిపించడంతో సోషల్ మీడియాలో వీడియో వైరల్‌గా మారింది. టైటిల్ వినడానికి ఫ్యామిలీ టచ్ ఉన్నట్టు అనిపించినా, సినిమా మాత్రం పూర్తిస్థాయి యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్నట్లు అర్థమఅవుతుంది. ఈ చిత్రానికి దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. 'ఓ బేబీ' వంటి సూపర్ హిట్ మూవీ తర్వాత సమంత-నందిని రెడ్డి కాంబినేషన్‌లో వస్తున్న మరో సినిమా కావడంతో అంచనాలు మరింత పెరిగాయి. కథను రాజ్ నిడిమోరు, వసంత్ మారిగంటి అందించగా, ఈ సినిమాను త్రలాల మూవీంగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

CHAITANYA VAARADHI" Telugu Daily Printed, Published and owned by Bonda Gopinadha Rao, D.No. 3-9, Bharanikam village&post, Paravada Mandalam, Visakhapatnam-531 021. Published at D.No. 3-9, Bharanikam village&post, Paravada Mandalam, Visakhapatnam-531 021.and Printed at Chaitanya Vaaradhi Printers, D.No. 3-9, Bharanikam village&post, Paravada Mandalam, Visakhapatnam-531 021. Editor : Bonda Gopinadharao, D.No. 3-9, Bharanikam village&post, Paravada Mandalam, Visakhapatnam-531 021. Cell : 9848682422, RNI.NO.APTEL\2006\18521, Postal Regd.No. ANK/0017/2015/2017 E-mail: chaitanyavaradhi@gmail.com